

TGTEL/25/A1713

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 145 | పేజీలు : 14 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 23 జూలై 2026 | వెల : 4/-



## విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారు

- ప్రతిపక్షాలపై రాజ్‌నాథ్ సింగ్ ఫైర్
- యువతను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారన్న రక్షణ మంత్రి
- యువతకు అన్యాయం జరగనివ్వబోమని రాజ్‌నాథ్ భరోసా
- విద్యార్థులు, యువత సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉందని హామీ
- చర్చ జరగాల్సిన వేదిక పార్లమెంటేనని వ్యాఖ్య
- ప్రతిపక్షాలు తమ అభిప్రాయాలను వీధుల్లో కాకుండా సభలో వెల్లడించాలని హితవు

## విద్యార్థుల నిరసనలు ఉధృతం

- నీట్ పేపర్ లీక్‌పై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు
- జంతర్‌మంతర్ వద్ద నిరసనలు హింసాత్మకం.. పోలీసులు, విద్యార్థుల మధ్య ఘర్షణలు
- పట్నాలో విద్యార్థులపై టియర్ గ్యాస్, వాటర్ క్యానన్లు
- బీహార్‌లో విద్యార్థులపై లాఠీ చార్జి
- దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో విద్యార్థి సంఘాలు, విపక్షాలు ఆందోళనలు




## నీట్‌పై చర్చకు సిద్ధం



- రాజకీయ ప్రయోజనాల కోసం విద్యార్థుల భవిష్యత్తో ఆడుకోవద్దు
- గతంలో కాంగ్రెస్, యూపీఏ హయాంలో ఎన్నో రాష్ట్రాల్లో పేపర్లు లీక్ జరిగాయన్న నడ్డా
- బంగాల్, కర్ణాటకలోనూ ప్రశ్నపత్రాలు లీక్ అయ్యాయని వ్యాఖ్య

# ప్రతి పేదవాడికి మంచి చేసేందుకు కృషి

- బీజేపీ, బీఆర్ఎస్‌లు చేసిన తప్పులను ప్రశ్నిస్తున్నందుకే తనపై కుట్ర
- ఓటరు జాబితాలో పేరు లేకపోతే ప్రభుత్వ పథకాలు రావు
- కొడంగల్‌లో 78 శాతం మాత్రమే ఎస్ఐఆర్‌లో నమోదు
- వచ్చే ఎన్నికల్లో ఓటు వేసే వారి జాబితా ఇప్పుడే నిర్ణయం అవుతోంది
- సర్‌పై కొడంగల్‌లో బీఎల్వోల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి
- బీజేపీ, బీఆర్ఎస్ వాళ్లు కలిసి ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఓట్లు తొలగిస్తున్నారు.



హైదరాబాద్

బీజేపీ, బీఆర్ఎస్‌లు చేసిన తప్పులను ప్రశ్నిస్తున్నందుకే తనపై కుట్ర చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఆ రెండు పార్టీలు వేరు కావొచ్చు కానీ, వాళ్ల లక్ష్యం మాత్రం ఒక్కటేనని చెప్పారు. తాను ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో ఓటరు జాబితా సమగ్ర సవరణపై బీఎల్ఏలతో నిర్వహించిన సమావేశంలో సీఎం మాట్లాడారు. ప్రతి పేదవాడికి మంచి చేసేందుకు కృషి చేస్తున్నామన్న సీఎం రేవంత్ రెడ్డి, ఈక్రమంలో రోజుకు 18 గంటలు పనిచేసినా సమయం సరిపోవట్లేదన్నారు. కొడంగల్‌లో నేరుగా ఎదుర్కోలేక తనను దెబ్బతీసేందుకు కాంగ్రెస్‌కు ఓట్లు వేసిన వాళ్ల ఓట్లు తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కొడంగల్‌లో దెబ్బతీస్తే రాష్ట్ర స్థాయికి రాలేడు అని ఆలోచిస్తున్నారని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు 90 శాతం కాంగ్రెస్‌కు - మిగతా3లో

## అర్బన్ ఇందిరమ్మ ఇళ్లకు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిందే

- గాంధీభవన్ ప్రజలతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖాముఖి
- సమస్యలను నేరుగా మంత్రి దృష్టికి తీసుకొచ్చిన బాధితులు
- ఇందిరమ్మ ఇండ్ల కోసం మరోసారి దరఖాస్తు చేసుకోవాల్సిందేనని స్పష్టం



హైదరాబాద్

హైదరాబాద్ క్యూర్ పరిధిలో లక్ష ఇళ్లు నిర్మించి ఇవ్వనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రస్తుతం 16 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్టుగా ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించిన మంత్రి గతంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నవారు కూడా మరోసారి దరఖాస్తు చేసుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. మీ సేవ కేంద్రాలు, వాట్సాప్, అధికారిక వెబ్‌సైట్ ద్వారా తిరిగి దరఖాస్తు చేసుకోవాలని మంత్రి సూచించారు. కొత్త - మిగతా3లో



### అదనపు ధాన్యం కొనుగోలు చేసేందుకు

# గ్రీన్‌సిగ్నల్

- రబీకి సంబంధించి అదనంగా 8 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు
- మొత్తంగా 43 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలుకు నిర్ణయం
- కేంద్రానికి కిషన్‌రెడ్డి, సంజయ్ కృతజ్ఞతలు

హైదరాబాద్

తెలంగాణ నుంచి మరింత ధాన్యం సేకరణకు కేంద్రప్రభుత్వం పచ్చజెండా ఊపింది. రబీ సీజన్‌కు సంబంధించి అదనంగా 8 లక్షల మెట్రిక్ టన్నులు బియ్యం రూపంలో కొనుగోలు చేసేందుకు ఆమోదం తెలిపింది. సవరించిన వరి కొనుగోలు అంచనా ప్రకారం బియ్యం రూపంలో 43 లక్షల - మిగతా3లో

## కాంగ్రెస్ చలో లోక్‌భవన్

# ఉద్రిక్తత

- పీసీసీ చీఫ్, మంత్రుల అరెస్ట్
- రాహుల్‌గాంధీ, విపక్షనేతల అరెస్టుకు నిరసనగా కాంగ్రెస్ చలో లోక్‌భవన్
- నెక్లెస్‌రోడ్ నుంచి లోక్‌భవన్ వరకు ర్యాలీ
- మంత్రులు, కాంగ్రెస్ నేతలను అరెస్టు చేసిన పోలీసులు



హైదరాబాద్

దిల్లీలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఇతర ప్రతిపక్ష నాయకుల అరెస్టును నిరసిస్తూ హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన "చలో లోక్‌భవన్" ర్యాలీ స్వల్ప ఉద్రిక్తతకు దారితీసింది. నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం నుంచి లోక్‌భవన్ వరకు చేపట్టిన ర్యాలీని లోక్‌భవన్ సమీపంలో పోలీసులు మధ్యలోనే అడ్డుకుని కాంగ్రెస్ ముఖ్య నాయకులను అదుపులోకి తీసుకున్నారు. భారీ బందోబస్తు ఏర్పాటు చేసి లోక్‌భవన్ పరిసరాలను పూర్తిగా పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. దిల్లీలో నిన్న రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతల అరెస్టుకు నిరసనగా ఏఐసీసీ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ నిరసన కార్యక్రమాలు చేపట్టింది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు - మిగతా3లో



## 10 ఏళ్లలో 152 పేపర్ లీక్‌లు.. ఒక్కరికీ శిక్ష లేదు

- 7.5 కోట్ల విద్యార్థులు ప్రభావితమయ్యారని వ్యాఖ్య
- ఒక్క కేసులోనూ శిక్ష పడలేదని విమర్శ
- విద్యార్థుల డిమాండ్లు సమంజసమేనంటూ మద్దతు
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్
- ప్రధాని క్షమాపణ చెప్పాలని రాహుల్ పట్టు

# 10 ఏళ్లలో 152 పేపర్ లీక్‌లు.. ఒక్కరికీ శిక్ష లేదు

**న్యూఢిల్లీ:** భారతదేశ విద్యా వ్యవస్థను మోదీ ప్రభుత్వం నాశనం చేస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. విద్యార్థుల డిమాండ్లు పూర్తిగా చట్టబద్ధమైనవని, వాటిపై రాజీ పడటానికి ఆస్కారం లేదని తేల్చిచెప్పారు. విద్యార్థుల పోరాటానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. నీట్--యూజీలో అవకతవకలు జరిగాయని, దీనికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ ధర్మేంద్ర ప్రధాన్ ఎందుకు రాజీనామా చేయడం లేదని నిలదీశారు. నిరసనకు దిగిన విద్యార్థులు ఉగ్రవాదులు కాదని.. వారు కేవలం నిష్పక్షపాతమైన విద్యా వ్యవస్థ కావాలని కోరుతున్నారని చెప్పారు. పరీక్షల్లో అక్రమాల వల్ల నష్టపోయిన వారికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ క్షమాపణ చెప్పాల్సిందేనని పేర్కొన్నారు. విద్యార్థులపై దాడికి బాధ్యులైన ప్రతి ఒక్కరినీ జవాబుదారీగా చేయాలన్నారు. రాహుల్ గాంధీ బుధవారం ఢిల్లీలో ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. దేశంలో విద్యా వ్యవస్థ రిగ్గింగ్‌కు గురైందని, అది సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం 'చలో సంసద్' నిరసన సందర్భంగా విద్యార్థులపై పోలీసుల దాడికి సంబంధించిన వీడియోను రాహుల్ ప్రదర్శించారు. ప్రభుత్వం, పాలకులు భయాందోళనలో ఉన్నారని, అందుకే విద్యార్థులను, ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ ఇంకా ఏం మాట్లాడారంటే..



**విద్యార్థుల డిమాండ్లు నెరవేర్చాలి..**

"ప్రధానమంత్రి నివాసం వద్ద మంగళవారం శాంతియుత నిరసనలో పాల్గొన్న నన్ను బలవంతంగా ఈడ్చేశారు. భౌతిక దాడి చేశారు, నిర్బంధించారు. అవన్నీ నేను లెక్కచేయను. అవి చాలా చిన్న విషయాలు. ప్రజల ఆకాంక్షలను వ్యక్తం చేయడమే నా పని. ఇప్పుడున్న విద్యా వ్యవస్థ వల్ల పేదలు ఇబ్బంది పడుతుండగా, ధనవంతులు పేపర్ లీక్‌లతో పరీక్షల్లో ఉత్తీర్ణులవుతున్నారు. ఈ పరిస్థితి కచ్చితంగా మారాలి. విద్యార్థులు లేవనెత్తిన మూడు డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి. విద్యార్థులపై దాడి చేసినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. విద్యార్థులకు ప్రధాని మోదీ క్షమాపణ చెప్పాలి.

**విద్య పేరిట దోచుకుంటున్నారు**

మన విద్యార్థులకు ఇలా ఎందుకు జరుగుతోంది అన్నదే ప్రశ్న. భద్రతా దళాలు వారిపై ఆయుధాలు గురిపెట్టడానికి, దాడి చేయడానికి విద్యార్థులు చేసిన తప్పేంటి? వారు ఈ దేశం తమకు ఇవ్వాల్సిన వాటిని కోరుతూ శాంతియుతంగా నిరసన తెలుపుతున్నారు. న్యాయబద్ధమైన విద్యా వ్యవస్థ కావాలని అంటున్నారు. విద్యా వ్యవస్థలో లోపాల వల్ల పిల్లలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అంతులేని ఒత్తిడికి గురవుతున్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ విద్యా వ్యవస్థల్లో ఒకటిగా పేరుగాంచిన మన విద్యా వ్యవస్థ నేడు లోపాలమయంగా మారిన సంగతి అందరికీ తెలుసు. గత దశాబ్ద కాలంలో 152 సార్లు ప్రశ్నపత్రాల లీకేజీలు జరిగాయి. కానీ, ఒక్కరికి కూడా శిక్ష పడలేదు. విద్యా వ్యవస్థ వైఫల్యం కారణంగా 7.5 కోట్ల మంది విద్యార్థులు ప్రభావితమయ్యారు. సమాజంలో ఒక వర్గం వ్యక్తులు మన విద్యా వ్యవస్థను, విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్నారు. మన దేశంలో కుటుంబాలు విద్య కోసం చేసే వార్షిక వ్యయం రూ.1.32 లక్షల కోట్లు. ఇది రూ.1.4 లక్షల కోట్ల విద్యా బడ్జెట్‌కు దాదాపు సమానం. విద్య పేరిట కుటుంబాలను దోచుకుంటున్నారు. దేశంలో తయారీ రంగం మూతపడింది, పరిశ్రమల్లో అవకాశాలు లేవు, కార్పొరేట్ ఉద్యోగాలు లేవు. ఇక మిగిలిన ఏకైక మార్గం ప్రభుత్వ ఉద్యోగం మాత్రమే. అవి కూడా దక్కకుండా విద్యావ్యవస్థను ధ్వంసం చేశారు" అని రాహుల్ గాంధీ నిప్పులు చెరిగారు.

**జితేంద్ర సింగ్ గురించి చర్చ అనవసరం**

కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తనపై చేసిన వ్యాఖ్యలను రాహుల్ గాంధీ కొట్టిపారేశారు. జితేంద్ర సింగ్‌ను 'అప్రస్తుత వ్యక్తి'గా అభివర్ణించారు. నీట్--యూజీపై చర్చకు రాహుల్ తొలుత అంగీకరించి, తర్వాత మాట మార్చారని, ప్రధాని మోదీ రాజీనామా చేయాలంటూ పట్టుబట్టారని జితేంద్ర సింగ్ మంగళవారం ఆరోపించిన సంగతి తెలిసిందే. దీనిపై రాహుల్ బుధవారం స్పందించారు. "జితేంద్ర సింగ్ తనకు నచ్చిన ఎలాంటి విషయాన్నైనా ఊహించుకోవచ్చు. అలా ఊహించుకోవడానికి ఆయనకు పూర్తి స్వేచ్ఛ ఉంది. దాని గురించి నాకు ఎలాంటి అభ్యంతరం లేదు"అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రి ఆరోపణల గురించి ఇప్పుడు మాట్లాడాల్సిన అవసరం లేదన్నారు. ఆయన గురించి చర్చ నిరర్థకమని పేర్కొన్నారు.

**పది రెట్లు దాడి చేసినా ఐ డోంట్ కేర్**

ప్రతి ప్రభుత్వంలోనూ నాయకత్వం మానసికంగా కుప్పకూలిపోయే సమయం వస్తుంది. ఇప్పుడు అదే జరిగింది. పోలీసులు నాతో ఎలా ప్రవర్తించారనేది నాకు అనవసరం. నేను పట్టించుకోను. నాతో ఐదు రెట్లు దారుణంగా ప్రవర్తించినా పట్టించుకోను. విద్యా వ్యవస్థపై, పత్రాల లీకేజీలను అరికట్టడంపై, పిల్లలకు చెల్లించాల్సిన ఖర్చులపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి. నా విషయంలో నచ్చింది చేసుకోండి. ఐదు రెట్లు కాదు కదా పది రెట్లు దాడి చేసినా ఐ డోంట్ కేర్. పోలీసులు నాతో ప్రవర్తించిన తీరువల్ల ఎన్నో విషయాలు నేర్చుకుంటాను. దెబ్బలు తినడం నాకు అలవాటే. అది సమస్యేమీ కాదు. ఇప్పుడంతా బాగానే ఉంది. ఒకటి రెండు దెబ్బలు తినడం పెద్ద విషయం కాదు. ఇంకా ఎన్నో దెబ్బలు తినడానికి సిద్ధంగా ఉన్నాను. పోలీసులు నన్ను ఈడ్చుకెళ్లి అక్కడి నుంచి తొలగించారు. అయితే, ఈ ప్రభుత్వాన్ని తొలగించమని నా చెవిలో చెప్పారు. ఆ భావన వారిలో ఉంది. జరిగిన దానిపై పోలీసులు కూడా సంతోషంగా లేరు. విద్యార్థులపై దాడి చేయడం దేశ భవిష్యత్తుకు వ్యతిరేకమైన నేరమని వివేకవంతులైన కొందరు పోలీసు సిబ్బంది భావిస్తున్నారు. నిరసనకారుల్లో తమ పిల్లలను చూసుకుంటున్నారు.

## నీట్‌పై చర్చకు సిద్ధం



నీట్ అంశంపై పార్లమెంట్‌లో చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, పేపర్ లీక్‌తో సంబంధమున్న అన్ని అంశాలపై సమగ్ర చర్చకు సిద్ధంగా ఉన్నామని కేంద్ర మంత్రి జేపీ నడ్డా తెలిపారు. విపక్షాలు అడిగే ప్రశ్నలకు పార్లమెంటులో సమాధానాలు ఇస్తామన్నారు. అయితే, విపక్షాలు చీటికిమాటికి గోల్‌పోస్టు మారుస్తున్నాయని, విద్యార్థుల భవిష్యత్ గురించి తమకు పూర్తి బాధ్యత ఉందని ఆయన స్పష్టం చేశారు.

గతంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పేపర్లు లీక్ అయ్యాయని, యూపీఏ హయాంలో ఎన్నో రాష్ట్రాల్లో పేపర్లు లీక్ జరిగాయని నడ్డా వ్యాఖ్యానించారు. విద్యార్థుల అంశాన్ని రాజకీయంగా వాడుకోవటం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. కొన్ని అంశాలనే టార్గెట్‌గా చేసుకుని రాహుల్‌గాంధీ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. హిమాచల్‌ప్రదేశ్, ఝార్ఖండ్ రాష్ట్రాల్లో పేపర్లు లీక్ జరిగిందని, తెలంగాణలో ఇంటర్ పేపర్, కేరళ, తమిళనాడులో పేపర్లు లీక్ అయ్యాయని తెలిపారు. బంగాల్, కర్ణాటకలోనూ ప్రశ్నపత్రాలు లీక్ అయ్యాయని పేర్కొన్నారు. కానీ, బీజేపీ ప్రభుత్వం మాత్రం బాధ్యయుతంగా వ్యవహరిస్తోందని తెలిపారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ ఘటనపై విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న నిరసనల నేపథ్యంలో నడ్డా దిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో మీడియాకు వివరాలు తెలియజేశారు.

**యువతను తప్పుదోవ పట్టించడానికి విఫల ప్రయత్నాలు**

కొందరు ప్రతిపక్ష నాయకులు విద్యార్థుల్లో కోపావేశాలను సృష్టిస్తున్నారని రాజ్?నాథ్? ఆందోళన వ్యక్తం చేశారు. యువతను తప్పుదోవ పట్టించడానికి విఫల ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. పార్లమెంటులో కాకుండా వీధుల్లో సమస్యలను పరిష్కరించుకోవడానికి ప్రతిపక్షం అనుచితమైన ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ప్రజాస్వామ్య సమస్యలను చర్చించడానికి సరైన వేదిక పార్లమెంట్ భవనమని, అక్కడ ప్రతిపక్షానికి తమ అభిప్రాయాన్ని స్వేచ్ఛగా వెల్లడించే పూర్తి స్వేచ్ఛ ఉందని తెలిపారు. తమ ప్రభుత్వం కూడా యువత భావాలు, ఆందోళనలను వినడానికి సిద్ధంగా ఉందని, ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ప్రతి అంశంపై అర్థవంతమైన చర్చ జరగాలని ప్రభుత్వం కూడా చెప్పిందన్నారు. సభ సజావుగా పనిచేసేందుకు ప్రతిపక్షాలు అనుమతించాలని కోరుతూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు. ఇదిలా ఉండగా, బుధవారం ఉదయం, ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంట్ ప్రాంగణంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నల్ల దుస్తులు ధరించి నిరసన తెలిపారు. ఈ నిరసనలో లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్? యాదవ్, కాంగ్రెస్? ఎంపీ ప్రియాంక గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారు

నీట్-యూజీ 2026 ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై దేశ రాజధానిలో విద్యార్థుల ఆందోళనలు కొనసాగుతున్న వేళ కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రతిపక్షాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. విద్యార్థులు, యువతను రాజకీయ ప్రయోజనాల కోసం సాధనంగా ఉపయోగించేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. విద్యార్థులకు ఎలాంటి అన్యాయం జరగకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం విద్యార్థులు, యువత సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉందని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. విద్యార్థుల ప్రతి ఆందోళనను విని పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత అని చెప్పారు. ప్రతిపక్ష నేతలు సృష్టిస్తున్న ఆగ్రహ వాతావరణం ప్రజలను, ముఖ్యంగా యువతను తప్పుదోవ పట్టించే విఫలయత్నమేనని విమర్శించారు. నీట్ ప్రశ్నపత్రం లీక్ అంశంపై చర్చకు ప్రభుత్వం మొదటి నుంచే సిద్ధంగా ఉందని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఇలాంటి అంశాలపై చర్చ జరగాల్సిన వేదిక పార్లమెంటేనని, వీధుల్లో కాకుండా సభలోనే ప్రతిపక్షాలు తమ అభిప్రాయాలను వెల్లడించాలని సూచించారు. పార్లమెంట్ సజావుగా నడిచేలా ప్రతిపక్షాలు సహకరించాలని కోరారు. నీట్-యూజీ ప్రశ్నపత్రం లీక్, విద్యార్థుల ఆందోళనలపై చర్చ చేపట్టాలంటూ ఇండియా కూటమి సభ్యులు పార్లమెంట్ ఉభయ సభల్లో నిరసన వ్యక్తం చేశారు. దీంతో లోక్‌సభ పలుమార్లు వాయిదా పడగా, రాజ్యసభ కూడా అంతరాయానికి గురైంది. అయితే ఈ అంశంపై చర్చకు ప్రభుత్వం పూర్తి సిద్ధంగా ఉందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మరోసారి స్పష్టం చేశారు.

## ఆరు వారాల గరిష్ఠానికి ముడి చమురు



అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు మరోసారి భగ్గుమన్నాయి. బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర గత ఆరు వారాల్లో తొలిసారిగా బ్యారెల్‌కు 95 డాలర్ల మార్కును అధిగమించింది. ప్రపంచ ఇంధన మార్కెట్లో నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, సరఫరా సంబంధిత ఆందోళనలు, మారుతున్న డిమాండ్ పరిస్థితులే ఈ ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలని మార్కెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా మధ్యప్రాచ్యంలో నెలకొన్న పరిణామాలు, ప్రధాన చమురు ఉత్పత్తి దేశాలు ఉత్పత్తిలో సర్దుబాట్లు చేయడం వంటివి ధరల పెరుగుదలకు దారితీశాయి. ఇది చమురు మార్కెట్లలో మళ్లీ అస్థిరతను సూచిస్తోందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇరాన్ మిలిటరీ స్థావరాలపై అమెరికా వైమానిక దాడులు కొనసాగిస్తుండటంతో, ప్రతిగా ఇరాన్ కూడా బహ్రెయిన్, కువైట్, జోర్డాన్‌లోని అమెరికా సైనిక స్థావరాలపై దాడులకు పాల్పడుతోంది. దీనికి తోడు యెమెన్‌కు చెందిన హూతీ తిరుగుబాటుదారులు సౌదీకి సంబంధించిన నౌకలను దిగ్బంధనం చేస్తామని హెచ్చరించడంతో, ఆయిల్ ట్యాంకర్లు తమ రవాణా మార్గాలను మార్చుకుంటున్నాయి. ముడి చమురు ధరల పెరుగుదల ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణం, రవాణా ఖర్చులపై నేరుగా ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇంధనం దిగుమతులపై ఆధారపడిన దేశాల ఆర్థిక వ్యవస్థలకు ఇది సవాలుగా మారనుంది. ఈ నేపథ్యంలో వివిధ దేశాలు ప్రభుత్వాలు, పారిశ్రామిక వర్గాలు మార్కెట్ కదలికలను నిశితంగా గమనిస్తున్నాయి. రానున్న రోజుల్లో ఒపెక్ం దేశాలు తీసుకోబోయే నిర్ణయాలు, అంతర్జాతీయ ఆర్థిక సంకేతాలపై చమురు ధరల గమనం ఆధారపడి ఉంటుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## విద్యార్థుల నిరసనలు ఉధృతం

**న్యూఢిల్లీ** నీట్ పేపర్ లీకేజీని నిరసిస్తూ, విద్యా వ్యవస్థలో సంస్కరణలు తేవాలనే డిమాండ్‌తో బుధవారం దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో విదార్థి సంఘాలు, విపక్షాలు ఆందోళనలు నిర్వహించాయి. జంతర్ మంతర్‌లో సీజేపీ బుధవారం కూడా తన దీక్షను కొనసాగించింది. అయితే దీక్షాస్థలి వద్ద విద్యార్థులకు, పోలీసులకు మధ్య బుధవారం రాత్రి ఘర్షణ జరిగింది. సీజేపీ ఆందోళనకారులు భద్రతా సిబ్బందిపై రాళ్లు రువ్వగా, వారిని చెదరగొట్టడానికి పోలీలసులు టియర్ గ్యాస్‌ను ప్రయోగించారు. కొంతమంది కర్రలు ధరించి భద్రతా సిబ్బందిపై దాడి చేస్తున్న దృశ్యాలు వైరల్‌గా మారాయి.

**బీహార్‌లో విద్యార్థులపై లాఠీ చార్జి**

లీకేజీ బాధ్యులను శిక్షించాలని, విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న డిమాండ్లతో బీహార్, యూపీ, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, మహారాష్ట్ర, పంజాబ్ రాష్ట్రాల్లో ఆందోళనలు చేపట్టారు. బీహార్‌లోని పట్నాలో లోక్‌భవన్‌కు ర్యాలీ నిర్వహించడానికి ప్రయత్నించిన విద్యార్థులపై లాఠీ చార్జి, వాటర్ క్యానన్లు, టియర్ గ్యాస్‌ను ప్రయోగించారు. మహారాష్ట్రలోని ముంబైలో ఆందోళన చేస్తున్న విద్యార్థులను పోలీసులు ఈడ్చుకుంటూ తీసుకు వెళ్లి వాహనాలు ఎక్కించారు.

# సిట్ నివేదిక తర్వాతే సీఈవో నియామకం

అయోధ్య రామమందిర ధార్మిక వ్యవహారాలను పర్యవేక్షించేందుకు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ 9 మందితో కూడిన ఓ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో అయోధ్యకు చెందిన ఐదుగురు సాధువులు, వేరే ప్రాంతాల నుంచి నలుగురు సభ్యులుగా ఉంటారు. ఈ మేరకు అయోధ్య రామాలయం విరాళాల చోరీ వ్యవహారం తర్వాత రెండోసారి సమావేశమైన ట్రస్ట్ సభ్యులు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రామాలయంలో అర్చకత్వం నిర్వహించే పూజారుల కోసం ఓ శాశ్వత శిక్షణ సంస్థను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ట్రస్టు కోశాధికారి గోవింద్ దేవ్ గిరి వెల్లడించారు. ఈ సంస్థలో శిక్షణ పూర్తి చేసుకున్న అర్చకులకు ట్రస్ట్ ద్వారా ధ్రువపత్రాలను అందజేస్తామని తెలిపారు. ట్రస్ట్ సీఈవో పదవికి దేశవ్యాప్తంగా 5 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించేందుకు నెల రోజుల సమయం పట్టే అవకాశం ఉందని చెప్పారు. ప్రస్తుత పరిపాలనా అవసరాలను దృష్టిలో ఉంచుకుని తాత్కాలికంగా ఓ అంతర్గత కార్యదర్శిని నియమించాలని సమావేశంలో నిర్ణయించినట్లు స్పష్టం చేశారు. రామాలయ విరాళాల దుర్వినియోగానికి సంబంధించి సిట్ తుది నివేదిక ఇంకా తమకు అందలేదన్న గోవింద్ దేవ్ గిరి సిట్ నివేదిక తర్వాతే సీఈవో నియామకంపై తదుపరి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. ధర్మకర్తల మండలి సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

ఈ సమావేశంలోనే, శ్రావణమాసంలో వచ్చే భక్తుల కోసం చేయాల్సిన ఏర్పాట్లు, ఖాళీగా ఉన్న ధర్మకర్తల పదవుల భర్తీ సహా, పలు పరిపాలనా, ఆర్థిక సమస్యలను కూడా సమీక్షించారు. ఈ సమావేశం తర్వాత ట్రస్ట్ తాత్కాలిక ప్రధాన కార్యదర్శి కృష్ణమోహన్?, కోశాధికారి గోవింద్? దేవ్? గిరి విలేకరులతో మాట్లాడారు. "రామ మందిరానికి సంబంధించిన అన్ని మతపరమైన వ్యవహారాలను పర్యవేక్షించడానికి ఒక శాశ్వత మత కమిటీని ఏర్పాటు చేయాలని ట్రస్ట్ నిర్ణయించింది. ఈ కమిటీలో 9 మంది సాధువులు ఉంటారు. వీరిలో ఐదుగురు అయోధ్యకు



చెందినవారు కాగా, నలుగురు బయటివారు ఉంటారు" అని గోవింద్ దేవ్ గిరి తెలిపారు.

**వైష్ణవ-రామానంది నిబంధనల అమలు!**

శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు సభ్యుడు, నిర్మోహి అఖాఢా అధిపతి దినేంద్ర దాస్ బుధవారం కీలక వ్యాఖ్యలు చేశారు. ఆలయ ట్రస్ట్‌లో ఖాళీగా ఉన్న మూడు స్థానాల్లో ఒక దానికి దివంగత ట్రస్టీ బిమ్లేంద్ర మోహన్ ప్రతాప్? మిశ్రా కుమారుడిని నియమించాలని కోరారు. దీనితోపాటు ఆలయ పూజా విధానాలు, ఆచారాలు కచ్చితంగా వైష్ణవ-రామానంది సంప్రదాయం ప్రకారమే జరగాలని తాను ట్రస్ట్ ముందు ప్రతిపాదించినట్లు తెలిపారు. వైష్ణవ సంప్రదాయంలోని ఈ విధానం ప్రకారం, శ్రీరాముడిని సర్వోన్నత దేవుడిగా పూజిస్తారు. ఈ సంప్రదాయం సంత్ రామానంద కాలం నుంచి వస్తోంది. అయోధ్యలోని మిగిలిన ఆలయాల తరహాలోనే ఈ రామాలయంలో కూడా రోజువారీ పూజలు, ఇతర కార్యక్రమాలు ఈ వైష్ణవ-రామానంది సంప్రదాయం ప్రకారమే జరుగుతాయి. అయితే దక్షిణ భారతదేశంలో అనుసరించే రామానుజాచార్య సంప్రదాయం ఇక్కడకు తీసుకురావడంపై కొన్ని వర్గాల నుంచి అభ్యంతరాలు వ్యక్తమైనట్లు ఆలయ వర్గాలు తెలిపాయి.

మరోవైపు మాజీ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్‌ను తిరిగి ట్రస్టులోకి తీసుకువచ్చే విషయమై ఏమైనా చర్చ జరిగిందా? అని విలేకరులు ప్రశ్నించగా, ఆ విషయంపై తనకు ఎలాంటి సమాచారం లేదని దినేంద్ర దాస్? చెప్పారు. అయితే ట్రస్ట్ తీసుకున్న ఏ నిర్ణయమైనా అందరికీ ఆమోదయోగ్యమేనని అన్నారు. అలాగే అయోధ్య రామమందిర విరాళా దుర్వినియోగం ఆరోపణల నేపథ్యంలో ప్రారంభించిన శు ద్ధీకరణ ప్రక్రియ అనేది ఒక ఆచారమని, ఇది మరో రెండు మూడు రోజులపాటు కొనసాగుతుందని దాస్? చెప్పారు. "ప్రాయశ్చిత్తంగా చేస్తున్న ఈ శుద్ధీకరణ ఆచారం ఇప్పటికే సానుకూల ఫలితాలను ఇస్తోంది. మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి" అని చెప్పారు.

# నీట్‌పై చర్చకు విపక్షాలు పట్టు

నీట్-యూజీ ప్రశ్నపత్రం లీక్ వివాదం, నిరసనకారులపై పోలీసుల చర్య, ప్రతిపక్ష నాయకుల నిర్బంధం పార్లమెంట్ లో మరోసారి తీవ్ర దుమారం రేపింది. ఈ అంశాలపై రాజ్యసభలో రూల్ 267 కింద అన్ని కార్యక్రమాలను నిలిపివేసి తక్షణ చర్చ చేపట్టాలని విపక్షాలు పట్టుబట్టాయి. అయితే ప్రభుత్వం అందుకు అంగీకరించకపోవడంతో సభలో ప్రతిష్టంభన కొనసాగుతోందని కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు జైరాం రమేశ్ ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. రాజ్యసభలో ప్రతిపక్ష నేత నేతృత్వంలో పలువురు విపక్ష పార్టీల సభ్యులు రూల్ 267 కింద నోటీసు సమర్పించినట్లు జైరాం రమేశ్ తెలిపారు. జులై 20న విద్యార్థుల శాంతియుత నిరసనల సందర్భంగా పోలీసులు అధిక బలప్రయోగానికి పాల్పడ్డారనే ఆరోపణలపై చర్చ జరపాలని వారు కోరినట్లు చెప్పారు. నీట్ అంశంపై రూల్ 267 కింద చర్చ నిర్వహించేందుకు ప్రభుత్వం నిరాకరించడమే రాజ్యసభలో ప్రతిష్టంభనకు ప్రధాన కారణమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి ఈ అంశంపై మౌనం వీడాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌పై కూడా చర్చ జరగాలని విపక్షం కోరుతోందన్నారు. అయితే రాజ్యసభలో రూల్ 267 ప్రకారం సభలో ముందుగా నిర్ణయించిన కార్యక్రమాలను నిలిపివేసి అత్యవసర ప్రజా ప్రయోజన అంశంపై వెంటనే చర్చ చేపట్టే అవకాశం ఉంటుంది. అయితే రూల్ 176 కింద స్వల్పకాలిక చర్చ మాత్రమే నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో రూల్ 267 కిందే చర్చ జరగాలని విపక్షం పట్టుబడుతుండగా, ప్రభుత్వం మాత్రం సభా నిబంధనలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని చెబుతోంది. లాఠీచార్జ్, టియర్ గ్యాస్, పెల్లెట్ గన్స్, షాక్ బ్యాటన్లు, వాటర్ క్యానన్ల వినియోగంపై సభలో సమగ్ర చర్చ జరగాలని విపక్షం డిమాండ్ చేసింది. అలాగే జులై 21న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో పాటు ఇతర విపక్ష నేతలను అదుపులోకి తీసుకున్న ఘటనపైనా వివరణ కోరింది. కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ మాట్లాడుతూ నీట్-సీబీఎస్ఈ పరీక్షల లీకేజీ అంశంపై వాయిదా తీర్మానం ద్వారా చర్చ జరగాలని అన్ని విపక్ష పార్టీలు ఏకగ్రీవంగా నిర్ణయించాయని తెలిపారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో పాటు భవిష్యత్తులో ప్రశ్నపత్రాల లీకేజీని అరికట్టేందుకు సమగ్ర కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ రామ్ గోపాల్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం చర్చకు దూరంగా పారిపోతోందని విమర్శించారు. సభ పదేపదే వాయిదా పడుతోందని, రాహుల్ గాంధీ నేతృత్వంలో జరిగిన నిరసనలకు తమ పార్టీ పూర్తి మద్దతు ఇచ్చిందని చెప్పారు.

చర్చకు సిద్ధమే: కేంద్రం

మరోవైపు ప్రభుత్వం మాత్రం నీట్? అంశంపై చర్చ నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. గత మూడు రోజులుగా చర్చకు సిద్ధమని అధికారికంగా తెలియజేస్తున్నామని చెప్పారు. అయితే ఏ నిబంధన కింద చర్చ జరపాలన్న అంశాన్ని అన్ని పార్టీల ఫ్లోర్? లీడర్లు కలిసి నిర్ణయించాలని సూచించారు. దేశ యువతకు సంబంధించిన అత్యంత కీలకమైన అంశమైనందున ఫలవంతమైన చర్చ జరగాలని ప్రభుత్వం కోరుకుంటోందన్నారు. ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రజల ముందుకు తీసుకురావడానికి కూడా ఈ చర్చ ఉపయోగపడుతుందని వివరించారు.

# కాంగ్రెస్ చలో లోక్‌భవన్ ఉద్రిక్తత

-మొదటిపేజీ తరువాయి

నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నుంచి లోక్‌భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు సంకెళ్లు వేసుకుని నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ర్యాలీని దృష్టిలో ఉంచుకుని నెక్లెస్ రోడ్డు నుంచి లోక్‌భవన్ వరకు పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో మొదలైన ర్యాలీని లోక్‌భవన్ సమీపంలో ప్రధాన కూడలి వద్దే పోలీసులు అడ్డుకున్నారు. ముందే మూడంచెల భద్రతా ఏర్పాట్లు చేసిన పోలీసులు ర్యాలీని నిలిపివేశారు. పోలీసుల అడ్డుకట్టను దాటేందుకు కొందరు కార్యకర్తలు ప్రయత్నించడంతో స్వల్పంగా ఉద్రిక్తత నెలకొంది. వెంటనే పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అప్పటికే మోహరించిన పోలీసు బలగాలకు అదనంగా పంజాగుట్ట పోలీసు స్టేషన్ నుంచి సిబ్బందిని, మహిళా కానిస్టేబుళ్లను రప్పించి భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఇదే సమయంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు మంత్రులు దామోదర్ రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారు షబీర్ అలీ సహా పలువురు నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు చేసిన పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రులను నాంపల్లి పోలీసు స్టేషన్‌కు తరలించారు. మిగిలిన నాయకులను పంజా గుట్ట పోలీసు స్టేషన్‌కు తరలించారు. కొద్దిసేపటి తరువాత వీళ్లను పోలీసులు విడుదల చేశారు. "రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్టు చేయడం, మహిళ అని చూడకుండా



ప్రియాంక గాంధీని తోపులాటతో అరెస్టు చేశారు. పోలీసులు ప్రజాస్వామ్యం మంటగలిసే విధంగా వ్యవహరించారు. మోదీ నీట్ పరీక్షలు సక్రమంగా నిర్వహించ లేకపోయారు. ధర్మేంద్ర ప్రధాన్ ఇప్పటివరకు రాజీనామా చేయలేదు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్నారు. పోలీసులతో రాజ్యాంగాన్ని నడుపుతామంటే భారతదేశంలో కుదరదు" – మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ అధ్యక్షుడు

**కొడంగల్‌లో సీఎం రేవంత్ రెడ్డి నిరసన**

దిల్లీలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ అరెస్టును వ్యతిరేకిస్తూ సీఎం రేవంత్ రెడ్డి నిరసన తెలిపారు. కొడంగల్‌లో తననివాసం నుంచి కిలోమీటర్ దూరంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ చేశారు. ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొన్న కార్యకర్తలు, కొడంగల్ ప్రజలు పాల్గొన్నారు.

**హనుమకొండలో నిరసన**

ఏఐసీసీ పిలుపు మేరకు హనుమకొండలో చేపట్టిన నిరసనలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కొండా సురేఖ పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

**ఖమ్మంలో భారీ ర్యాలీ**

రాహుల్‌గాంధీ అరెస్టును వ్యతిరేకిస్తూ ఖమ్మంలో కాంగ్రెస్ శ్రేణుల భారీ ర్యాలీ చేపట్టారు. ఖమ్మం కాంగ్రెస్ కార్యాలయం నుంచి అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ చేశారు. ర్యాలీలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# అదనపు ధాన్యం కొనుగోలు చేసేందుకు గ్రీన్‌సిగ్నల్

-మొదటిపేజీ తరువాయి

మెట్రిక్ టన్నుల కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణలో వెహికల్ లొకేషన్ ట్రాకింగ్ సిస్టమ్‌ను (వీఎల్‌టీఎస్) 2026 సెప్టెంబర్ 30వ తేదీలోపు పూర్తిగా అమలు చేయాలని స్పష్టంచేసింది. పార్లమెంటులో కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో సమావేశమైన కేంద్రమంత్రి బండి సంజయ్ అదనంగా ధాన్యం కొనుగోలుకు అనుమతించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

**ప్రహ్లాద్ జోషికి కిషన్‌రెడ్డి కృతజ్ఞతలు**

తెలంగాణ రాష్ట్రం నుంచి బియ్యం సేకరణను మరో 8 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల కేంద్రమంత్రి కిషన్?రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రైతుల మేలు కోసం బీజేపీ ప్రజాప్రతినిధుల విజ్ఞప్తులకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకోవడం సంతోషకరం అన్నారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2025–26కు సంబంధించి సీజన్ ప్రారంభానికి ముందే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారుల సమక్షంలో తెలంగాణ నుంచి 35 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరించాలని సంయుక్తంగా నిర్ణయించారన్నారు. తెలంగాణలో ఈసారి ధాన్యం ఉత్పత్తిని దృష్టిలో పెట్టుకుని తెలంగాణకు చెందిన బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు కలిసి జూలై 8న కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ప్రజాపంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో సమావేశమయ్యారు. 'తెలంగాణ నుంచి



బియ్యం సేకరణ పరిమాణాన్ని పెంచాలని విజ్ఞప్తి చేశాం. మా విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం, బియ్యం సేకరణ లక్ష్యాన్ని 35 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 43 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. తెలంగాణ రైతుల పరిస్థితులను అర్థం చేసుకుని బియ్యం సేకరణ పెంపు నిర్ణయం తీసుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి హృదయపూర్వక కృతజ్ఞతలు. అలాగే మా విజ్ఞప్తికి వెంటనే స్పందించి సానుకూల నిర్ణయం తీసుకునేలా సహకరించిన కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు' అని కిషన్?రెడ్డి తెలిపారు.

# అర్బన్ ఇందిరమ్మ ఇళ్లకు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిందే

-మొదటిపేజీ తరువాయి

దరఖాస్తులతోపాటు పాత దరఖాస్తులను కూడా సమగ్రంగా పరిశీలించి అర్హులందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. యాప్‌లో వస్తున్న చిన్న, చిన్న సమస్యలను సరిదిద్దుతామని ప్రకటించారు. గాంధీభవన్‌లో నిర్వహించిన ప్రజలతో ముఖా ముఖి కార్యక్రమంలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలు తమ సమస్యలు చెప్పుకునే అవకాశం కూడా లేకుండా పోయిందని, ఇప్పుడు ప్రతి వారం గాంధీ భవన్‌లో మంత్రులు నేరుగా ప్రజల నుంచి వినతులు స్వీక రిస్తూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.



**సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం**

భూములు, ఇండ్లు, రెవెన్యూ, సంక్షేమ పథకాలకు సంబంధించిన సమస్యలను బాధితులు నేరుగా మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. కొన్ని సమస్యలపై అక్కడికక్కడే జిల్లా కలెక్టర్లకు ఫోన్ చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. గత ప్రభుత్వంలో మంత్రులు ప్రజలకు అందుబాటులో ఉండేవారు కాదని, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగినా ఫలితం ఉండేది కాదని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి వారం ఒక మంత్రి గాంధీభవన్‌లో ప్రజలతో ముఖాముఖి నిర్వహిస్తూ నేరుగా సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

**ఇంటి స్థలంలో వాటా హక్కు**

గత ప్రభుత్వ నగరాలకు 30 నుంచి 40 కిలోమీటర్ల దూరంలో ఇండ్లు నిర్మించడం వల్ల ఉపాధి అవకాశాలు దూరమవుతాయనే కారణంతో చాలా మంది పేదలు ఆ ఇళ్లలో నివసించలేదని పొంగులేటి ఆరోపించారు. అలాంటి పరిస్థితి మళ్లీ రాకుండా పేదలు పుట్టి పెరిగిన ప్రాంతంలోనే నివాసం కల్పించాలనే ఉద్దేశంతో ప్రతి నియోజకవర్గాన్ని యూనిట్‌గా తీసుకుని ఇందిరమ్మ టవర్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ టవర్లలో నిర్మించే ఫ్లాట్ల విలువ రూ.40 లక్షల నుంచి కోటి రూపాయల వరకు ఉంటుందని, లబ్ధిదారులకు ఇంటి స్థలంలో వాటా హక్కు కూడా కల్పిస్తామని వివరించారు.

## ప్రతి పేదవాడికి మంచి చేసేందుకు కృషి

-మొదటిపేజీ తరువాయి

ఓట్లు వేస్తారని, వారి ఓట్లు తొలగిద్దామని చూస్తున్నారని ఆరోపించారు. కొడంగల్‌లో 78 శాతం మంది సర్? ప్రక్రియలో పాల్గొన్నారని తెలిపారు. మిగిలిన 22 శాతం ఓట్లు నమోదు చేయించాలని అధికారులకు సూచించారు.

"సర్‌లో కేవలం మైనార్టీల ఓట్లే తొలగిస్తున్నారనే ఒక అపోహ ఉంది. బీజేపీ, బీఆర్ఎస్ వాళ్లు కలిసి ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఓట్లు తొలగిస్తున్నారు. ఎందుకంటే ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు 90 శాతం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తరు, లెక్క గట్టి గంప గుత్తగా తీసి ఈ ఓట్లను బయట పడేసి రేవంత్ రెడ్డి సంగతి చెప్పొచ్చని అనుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయాలని బీజేపీ, బీఆర్ఎస్?లు ఒక్కటై పేదల ఓట్లు తొలగించే ప్రయత్నం చేస్తున్నాయి. ఎందుకంటే ఇక్కడ బీజేపీ ఉన్నది లేదు, ఊడేది లేదు. బీజేపీ, బీఆర్?ఎస్? ఒక్కటై మనతో కొట్లాడలని వాళ్ల కుట్ర. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్?ఎస్? వాళ్లే బీజేపీకి ఓట్లు వేయించారు. వీటిన్నింటిని తిప్పి కొట్టాలంటే గ్రామంలో ఉన్న వారి వల్లనే అవుతుంది" –రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

**ఆధారాలు చూపి నమోదు చేసుకోండి**

ఓటర్లతో బీఎల్‌ఏలు ఎస్ఐఆర్ తప్పకుండా నమోదు చేయించాలన్న సీఎం, ఓటరు జాబితాలో పేరు లేకపోతే ప్రభుత్వ సంక్షేమ పథకాలు రావని చెప్పారు. గతంతో పోలిస్తే సరైన వివరాలు లేకపోతే పక్కన పెడతారన్న ఆయన అనుమానాస్పదంగా ఉంటే సరైన ఆధారాలు చూపి ఓటర్లుగా నమోదు చేసుకోవాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో ఓటు వేసే వారి జాబితా ఇప్పుడే నిర్ణయం అవుతోందని, కొడంగల్ నియోజకవర్గంలో అర్హులైన వారి ఓట్లు తొలగించేందుకు వీల్లేదని తేల్చి చెప్పారు. ఈనెలాఖరు నాటికి కొడంగల్‌లో 100 శాతం సర్? ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. తనపై కుట్రలు చేసేవాళ్లను మీరే దెబ్బకొట్టాలని రేవంత్?రెడ్డి ప్రజలను కోరారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ నేతలు, బీఎల్‌ఏలూ ఈ సమావేశానికి హాజరయ్యారు.

**కాంగ్రెస్ అగ్రనేతల అరెస్టుకు కొడంగల్‌లో సీఎం నిరసన**

కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందేనని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. దిల్లీలో మంగళవారం రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీని అరెస్ట్ చేయడంతో నిరసనగా వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో కాంగ్రెస్ శ్రేణులు, నాయకులతో కలిసి సీఎం ధర్నా చేపట్టారు. కొడంగల్‌లోని తన నివాసం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. నీట్ ప్రశ్నాపత్రాలను పల్లీ బఠానీల్లా కోట్ల రూపాయలకు అమ్ముకుని లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఆందోళన చేస్తున్న విద్యార్థులపై దిల్లీ పోలీసులు లాఠీఛార్జ్‌లు, టీయర్?గ్యాస్ ప్రయోగం, పాశవిక దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ రక్తం కళ్ల జూసిన కేంద్ర ప్రభుత్వాన్ని వదిలి పెట్టేది లేదని రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

"విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని దేశం నలుమూలల నుంచి యువకులు దిల్లీ జంతర్ మంతర్‌లో కదం తొక్కి డిమాండ్ చేశారు. నీట్, సీబీఎస్ఈ ప్రశ్నపత్రాల లీక్‌ల గురించి చర్చ జరగకుండా అడ్డుకున్నాడు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఆందోళన చేస్తున్న విద్యార్థులపై దిల్లీ పోలీసులు లాఠీఛార్జ్‌లు, బాష్పవాయువుతో పాశవిక దాడి చేశారు. రాహుల్‌గాంధీ రక్తం కళ్ల జూసిన కేంద్ర ప్రభుత్వాన్ని వదిలి పెట్టేది లేదు"

## కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ - నాంపల్లి రోడ్‌లో హైటెన్షన్

**గాంధీభవన్ ముట్టడికి యత్నించిన బీజేపీ నేతలు**

**ఉద్రిక్తతల నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అరెస్టు**

**పోటీగా బీజేపీ కార్యాలయం ముట్టడికి యత్నంచిన కాంగ్రెస్ నేతలు**

**ఉద్రిక్తత, పలువురి అరెస్టు**



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నివాసం వద్ద రాహుల్ గాంధీ నేతృత్వంలో ధర్నా చేయడాన్ని నిరసిస్తూ బీజేపీ గాంధీ భవన్ ముట్టడికి యత్నించింది. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు నేతృత్వంలో పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి గాంధీ భవన్ భవన్ ముట్టడికి బయల్దేరిన కాషాయ శ్రేణులను పోలీసులు అడ్డుకున్నారు. పార్టీ రాష్ట్ర కార్యాలయం సమీపంలో బారికేడ్లు వేసి బీజేపీ నేతలను నిలువరించారు. దీంతో బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. కాషాయ శ్రేణులకు పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట, వాగ్వాదం చోటు చేసుకుంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావుతో పాటు కాషాయ శ్రేణులను అరెస్ట్ చేసి గోషామహల్ పోలీస్ స్టేషన్?కు తరలించారు. మరోవైపు బీజేపీ యువ మోర్చా కార్యకర్తలు గాంధీ భవన్ వద్ద ఉన్న కాంగ్రెస్ ఫ్లెక్సీలను చించివేశారు. లోక్ భవన్?ను ముట్టడించే నైతిక హక్కు కాంగ్రెస్?కు లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. రాహుల్ గాంధీ వ్యవహరించిన తీరు ప్రజాస్వామ్యానికి విరుద్ధం అన్నారు. ప్రతిపక్ష నేతగా చర్చకు రమ్మంటే పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు విదేశీ శక్తులు కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు. విదేశీ కుట్రలకు రాహుల్ గాంధీ వత్తాసు పలుకుతున్నారని మండిపడ్డారు.

**బీజేపీ కార్యాలయం ముట్టడికి కాంగ్రెస్ శ్రేణులు యత్నం**

బీజేపీ నేతలు గాంధీభవన్ ముట్టడిని నిరసిస్తూ పోటీగా బీజేపీ కార్యాలయం ముట్టడికి కాంగ్రెస్ శ్రేణులు యత్నించాయి. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్? నేతృత్వంలో కాంగ్రెస్ నేతలు, ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలు బీజేపీ ఆఫీస్ ముట్టడికి యత్నంచడంతో ఉద్రిక్తత నెలకొంది. ఈ క్రమంలోనే బీజేపీ, కాంగ్రెస్ శ్రేణులు పరస్పరం ఒకరిపైకి ఒకరు కర్రలు, రాళ్లు రువ్వుకున్నారు. ఈ దాడిలో ఓ మహిళా కానిస్టేబుల్ కాలికి గాయమైంది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు యువజన కాంగ్రెస్, ఎన్?ఎస్?యూఐ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల ముట్టడులతో భారీగా ట్రాఫిక్ జామ్? ఏర్పడింది. నాంపల్లి నుంచి ఎంజీబీఎస్? వెళ్లే మార్గంలో వాహనాల ప్రయాణాలకు అంతరాయం ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

## తెలంగాణలో విద్యాసంస్థల బంద్‌కు పిలుపు

దేశవ్యాప్తంగా కలకలం రేపిన నీట్ పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీలు, అవకతవకలకు నిరసనగా జులై 24న తెలంగాణ వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థి సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చింది. ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యూఐ, పీడీఎస్‌యూ, ఏఐఎఫ్‌డీఎస్, ఏఐఎస్‌బీ, ఏఐపీఎస్‌యూ సంఘాలు ఈ బంద్‌లో పాల్గొంటున్నాయి. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో విద్యార్థి సంఘాల నాయకులు బంద్ వివరాలను వెల్లడించారు. వరుస పరీక్షల నిర్వహణలో వైఫల్యాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశ విద్యా వ్యవస్థను తీవ్ర సంక్షోభంలోకి నెట్టిందని ఆరోపించారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)ని రద్దు చేయాలని, విద్యా వ్యవస్థ స్వయంప్రతిపత్తికి భంగం కలిగిస్తోందని ఆరోపిస్తున్న వీవీబీఎస్ఏ బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులు, యువతపై జరిగిన పోలీసుల దాడిపై పారదర్శక విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. జులై 24న జరిగే విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థులు, ఉపాధ్యాయులు, యాజమాన్యాలు, తల్లిదండ్రులు, మేధావులు సంపూర్ణ మద్దతు తెలిపి విజయవంతం చేయాలని విద్యార్థి సంఘాల ఐక్యవేదిక విజ్ఞప్తి చేసింది.

# ప్రజల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే సహకారంతో కృషి







నాయకులు సోమ శ్రీనివాస్

**రాజేంద్రనగర్,జులై22(సూర్యరేఖ):** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేయడం జరుగుతుందని నాయకులు సోమ శ్రీనివాస్ అన్నారు.బుధవారం బాబుల్ రెడ్డినగర్ లో సుమారు రూ.26 లక్షలతో కొత్తగా సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చొరవతో స్థానికంగా అనేక సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఎవరికి ఎలాంటి సమస్యలు ఎదురైనా వాటి పరిష్కారంపై దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు. అన్ని సమస్యలను ఎమ్మెల్యేకు వివరించి పరిష్కరించేలా చొరవ చూపుతున్నామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ధనంజయ ,ప్రేమ్‌గౌడ్, సరికొండ వెంకటేష్,కాళిదాస్,వీ.మల్లేష్,ఓం ప్రకాష్,లక్ష్మారెడ్డి,పల్లపు జగన్,ఏటీ నాగరాజు,డీ.కృష్ణ, దుర్గాప్రసాద్,శ్రీనివాస్ రెడ్డి,హనుమంత్ సాగర్, కేఎస్ రెడ్డి,విజయలక్ష్మి,శోభా,రవి ముదిరాజ్, పవన్,సోమ సందీప్,రాయుడు, నవీన్,ఎం. శ్రీనివాస్,రాము,వల్లకొండ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మంత్రిని కోరిన మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి



**రాజేంద్రనగర్,జులై22(సూర్యరేఖ):** కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామిని కోరారు.ఈ మేరకు వనంపల్లి జైపాల్ రెడ్డి మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలను వివరించి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకట్ స్వామి రాష్ట్ర ముఖ్యమంత్రితో మున్సిపల్ కార్మికుల వేతనాల పెంపుదల కోసం మాట్లాడి వివరిస్తానన్నారు.ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోతానని చెప్పినట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 6 ను ప్రకటించడం జరిగిందని,మున్సిపల్ కార్మికులకు ఈ జీవో అమలు చేస్తే అన్యాయం జరుగుతుందని మంత్రికి వివరించామన్నారు.గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్,మున్సిపల్ కార్పొరేషన్,మున్సిపాలిటీల లో ఇప్పటికే ఇస్తున్న వేతనాల కంటే ప్రభుత్వం విడుదల చేసిన జీవోలో తక్కువగా ఉన్నాయని వివరించారు.మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెరుగలేదని వివరించారు.కార్మిక శాఖ పరిధిలో ఉన్న మున్సిపల్ కార్మికుల సమస్యలు సచివాలయంలో లా సెక్రటరీ పాపిరెడ్డికి యూనియన్ నాయకులకు ప్రభుత్వంతో చర్చలకు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు వనంపల్లి జైపాల్ రెడ్డి వెల్లడించారు.

## ఓటు ప్రజాస్వామ్య హక్కు మాత్రమే కాదు..దేశ భవిష్యత్తును నిర్ణయించే అమూల్యమైన స్వరం

టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి,జులై22(సూర్యరేఖ):** ఓటు ప్రజాస్వామ్య హక్కు మాత్రమే కాదని,దేశ భవిష్యత్తును నిర్ణయించే అమూల్యమైన స్వరం అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు.బుధవారం శంశీగూడ డివిజన్ పరిధిలోని శంశీగూడలో నిర్వహిస్తున్న "సర్" కార్యక్రమంలో భాగంగా బీఎల్‌ఓ లు,కాంగ్రెస్ పార్టీ పార్టీ బిఎల్‌ఏలు,కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొని వివరాలను సేకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.."సర్" కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని,పేరు ఓటరు జాబితాలో నమోదై ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని,ప్రతి అర్హత కలిగిన పౌరుడు తన ఓటరు నమోదు వివరాలు సరైనవిగా,తాజాగా ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని కోరారు.శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్‌గా,టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రజలందరూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో పాల్గొనాలని శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలకు,ముఖ్యంగా యువతకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు పట్వారి శశిధర్,ప్రభాకర్, భీమ్ రావు,శ్రీనివాస్,బాబు,వెంకట్,మల్లేష్,వీరన్న,రాజన్న,నర్సింగ్ రావు, సుబ్బు,చింటూ,దర్శన్,భూమన,దయాకర్,ప్రవీణ్,దశరథ్,నాగేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,కొండయ్య,జగదీష్,కృష్ణ,మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు శ్రీదేవి,నాయకులు లలిత,కృష్ణవేణి,లక్ష్మి,యాదమ్మ,మమత,డి లక్ష్మి,అర్చన, శ్రీదేవి,భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## బాపన్‌పల్లి గ్రామంలో 100 శాతం ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి



**దామరగిద్ద,జులై22(సూర్యరేఖ):** నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం బాపన్‌పల్లి గ్రామంలో బాపన్‌పల్లి గ్రామంలో 100 శాతం ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి అయినట్లు ఆ గ్రామ సర్పంచ్ గవినోళ్ల శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గవినోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ..ప్రక్రియ విజయవంతంగా పూర్తవ్వడానికి అహర్నిశలు కృషి చేసిన బీఎల్‌ఓలు,బీఎల్‌ఏలు,పంచాయతీ సిబ్బందితో పాటు సహకరించిన గ్రామ ప్రజలకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించి,అవసరమైన వివరాలను సకాలంలో సేకరించి ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన అధికారుల సేవలను ఆయన కొనియాడారు.గ్రామ ప్రజలు చూపిన సహకారం వల్లే బాపన్‌పల్లి గ్రామం ఎస్ఐఆర్ ప్రక్రియను 100 శాతం పూర్తి చేయగలిగిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగస్వాములైన బీఎల్‌ఓ, బీఎల్‌ఏలు,జీపీఓ,పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలందరికీ సర్పంచ్ గవినోళ్ల శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఎన్ సీవీఈటీ,ఎన్ఐఆర్డీపీఆల్ ను అవార్డింగ్ బాడీ (డ్యూయల్)గా గుర్తింపు..



**రాజేంద్రనగర్,జులై22(సూర్యరేఖ)** అ జాతీయ వృత్తి విద్యా,శిక్షణ మండలి,భారత ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి శాఖకు చెందిన ఒక స్వయంప్రతిపత్తి సంస్థ అయిన జాతీయ గ్రామీణాభివృద్ధి,పంచాయతీ రాజ్ సంస్థ,అవార్డింగ్ బాడీ – డ్యూయల్ గా గుర్తింపు కోసం ఒప్పందం చేసుకొని సంతకం చేశాయి.ఈ గుర్తింపు ద్వారా ఎన్ఐఆర్డీపీఆర్ తన ఆమోదిత లేదా స్వీకరించిన అర్హతల కోసం,అవార్డింగ్ బాడీ యాజమాన్యంలో లేదా పూర్తి నిర్వహణలో ఉన్న క్యాంపస్‌లు లేదా శిక్షణా కేంద్రాలలో నేరుగా శిక్షణ ఇస్తున్న చోట,అభ్యాసకులకు అవార్డులు ఇవ్వడానికి,మూల్యాంకనం చేయడానికి,ధృవీకరించడానికి అర్హత పొందుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.నైపుణ్యాభివృద్ధి,వ్యవస్థాపకత శాఖ అదనపు కార్యదర్శి, కార్యనిర్వాహక సభ్యులు నిరంజన్ కుమార్ సుధాన్సు అధ్యక్షతన ఈ ఒప్పంద సంతకాల కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో కల్నల్ విక్రమ్ సింగ్ భాటి,కల్నల్ సౌరభ్ ఎస్.బిష్ట్,డాక్టర్ జ్యోతిస్ సత్యపాలన్,డాక్టర్ సంధ్యా గోపకుమారన్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో తల్లితో గొడవ తల్లి చేతిలో దారుణ హత్య

అవనిగడ్డలో మంగళవారం రాత్రి దారుణం చోటుచేసుకుంది. చల్లపల్లి పడమర వీధిలో మద్యం మత్తులో ఉన్న కొడుకు మోతుకూరి దుర్గాప్రసాద్ (35) తన తల్లి నాగమణిపై దాడికి ప్రయత్నించాడు. ఈ క్రమంలో తల్లి నాగమణి ఎదురు తిరిగి కొడుకుని కొట్టడంతో అతను మృతి చెందాడు. అనంతరం తల్లి నాగమణి పరారైంది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.

## వరుస తప్పులతో ఉదయ్ కృష్ణారెడ్డి

**ఒంగోలు, హైదరాబాద్ :** ఎంతోమంది ఐఏఎస్, ఐపీఎస్ కాంపిటీటర్లకు ఆదర్శంగా నిలిచి, శ్రమించి సాధించిన విజయాన్ని ఒక క్రమశిక్షణతో ముందుకు తీసుకెళ్లాల్సిన ఒక ఐపీఎస్ ట్రైనీ అధికారి.. వ్యక్తిగత ప్రవర్తనా లోపాలు, విలువలేని నిర్ణయాలతో తన చేజేతులా కెరీర్‌ను నాశనం చేసుకున్న ఆశ్చర్యపరుస్తోంది. ట్రైనీ ఐపీఎస్ అధికారి ఉదయ్ కృష్ణారెడ్డి వ్యవహారంలో వెలుగు చూసిన వరుస పరిణామాలు, సహ–ట్రైనీతో వివాదం , ఆ తర్వాత చోటుచేసుకున్న డ్రామాలు ఆయన తీవ్రమైన నైతిక పతనానికి నిదర్శనంగా నిలిచాయి. ఉన్నతమైన స్థానానికి చేరుకున్న తొలి మెట్టులోనే నైతికంగా దృఢంగా నిలబడాల్సింది పోయి, ప్రవర్తనా నియమావళిని విస్మరించడం వల్లనే ఈ పరిణామాలు పీకల మీదకు వచ్చాయి.తోటి వివాహిత ట్రైనీ ఐపీఎస్ అధికారితో ఉన్న వ్యక్తిగత సంబంధం బెడిసికొట్టడం, దానిపై పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కేంతగా విభేదాలు రావడం ఒక ఎత్తయితే.. ఆ తర్వాత ఆయన ప్రదర్శించిన వైఖరి మరింత ఆశ్చర్యానికి గురిచేసింది. సోషల్ మీడియా వేదికగా వ్యక్తిగత విషయాలను బహిర్గతం చేయడం, లీగల్ నోటీసులకు విరుద్ధంగా వ్యవహరించడం , సింపతీ పొందడానికి ఆత్మహత్యాయత్నం నాటకాలు ఆడటం వంటి చర్యలు సర్వీస్ నిబంధనలకు సంపూర్ణంగా విరుద్ధం. ఇద్దరు వ్యక్తుల మధ్య పరస్పరం మాట్లాడుకుని సర్దుబాటు చేసుకోవాల్సిన లేదా చట్టబద్ధంగా పరిష్కరించుకోవాల్సిన సమస్యను రోడ్డున పడేసి, రచ్చ చేసుకోవడం ద్వారా ఉదయ్ కృష్ణారెడ్డి తన ప్రొఫెషనలిజాన్ని గాలికి వదిలేశారనే విమర్శలు ఎదుర్కొంటున్నారు.భారత సివిల్ సర్వీసెస్‌లో పనిచేసే అధికారులకు నైతికత , ఆత్మనిగ్రహం, భావోద్వేగ నియంత్రణ అత్యంత కీలకమైన అంశాలు. బాధ్యతాయుతమైన ఐపీఎస్ అధికారిగా దేశానికి సేవ చేయాల్సిన వ్యక్తి, ట్రైనింగ్ దశలోనే ఇలాంటి తీవ్రమైన ఆరోపణలు, నైతిక లోపాలు ఎదుర్కొని కేంద్ర హోంశాఖ ద్వారా సస్పెన్షన్‌కు గురికావడం ఒక రకంగా వ్యవస్థాత్మక వైఫల్యాన్ని కూడా ఎత్తిచూపుతోంది. విజయం నెత్తికెక్కించుకోకుండా, తన లక్ష్యాన్ని, రాజ్యాంగ బద్ధమైన బాధ్యతలను నిరంతరం గుర్తు చేసుకుంటూ ముందుకు సాగాల్సిన ఉదయ్ కృష్ణారెడ్డి.. తప్పు మీద తప్పు చేస్తూ తన కెరీర్‌ను రిస్కులో పెట్టుకున్నారుఇప్పుడు ప్రభుత్వం, కేంద్ర హోంశాఖ తీసుకున్న కఠిన చర్యల వల్ల ఆయనకు తన తప్పులను దిద్దుకునే అవకాశం కూడా లేకుండా పోయింది. ఐపీఎస్ స్థాయికి ఎదిగినప్పటికీ వ్యక్తిగత జీవితంలో నియంత్రణ, బాధ్యత లోపిస్తే ఎంతటి ఉన్నతమైన కెరీర్ అయినా క్షణాల్లో తుడిచిపెట్టుకుపోతుందనడానికి ఈ సంఘటన ఒక బలమైన హెచ్చరిక. సివిల్ సర్వీసెస్ సాధించాలనుకునే వేలాది మంది యువతకు ఉదయ్ కృష్ణారెడ్డి ఉదంతం ఒక పాఠంగా నిలవనుంది. సామర్థ్యం ఎంత ముఖ్యమో, వృత్తిపరమైన, వ్యక్తిగత నైతికత అంతకంటే ముఖ్యం. విజయం మత్తులో ఉదయ్

## అనాథ వృద్ధురాలికి ఆసరాగా నిలిచిన చిలకలగూడ ఇన్ స్పెక్టర్

వలిశెట్టి రామకృష్ణ ఆమెకు అండగా నిలిచిన పోలీసులు




**సికింద్రాబాద్,జులై22(సూర్యరేఖ)** గాంధీ ఆసుపత్రి ఆవరణలో దిక్కుతోచని స్థితిలో ఉన్న ఓ వృద్ధురాలిని గుర్తించిన చిలకలగూడ ఇన్ స్పెక్టర్ వలిశెట్టి రామకృష్ణ ఆమెకు అండగా నిలిచి పోలీసుల మానవత్వాన్ని చాటుకున్నారు.మంగళవారం రాత్రి విధుల్లో ఉన్న చిలకలగూడ ఇన్ స్పెక్టర్ రామకృష్ణ గాంధీ ఆసుపత్రి పరిసరాల్లో తనిఖీలు చేస్తుండగా,అక్కడ ఒంటరిగా ఉన్న యాదమ్మ (70)అనే వృద్ధురాలు కనిపించింది.ఆమె దగ్గరకు వెళ్లి వివరాలు విచారించగా,తనకు ఎవరూ లేరని ఆవేదన వ్యక్తం చేసింది.స్పందించిన ఇన్ స్పెక్టర్,ఆమెను న్యూభోయిగూడలోని మిషనరీస్ ఆఫ్ చారిటీ అనాథ శరణాలయానికి తరలించి సురక్షితంగా ఆశ్రయం కల్పించారు.ఆపదలో ఉన్న వృద్ధురాలిని ఆదుకున్న ఇన్ స్పెక్టర్ వలిశెట్టి రామకృష్ణ ఎస్సై చంద్రయ్య,హెడ్ కానిస్టేబుల్ టీ.శరత్,పూస శ్రీనివాస్,పీసీ వినయ్,లను స్థానికులు అభినందించారు.వృద్ధురాలు కేవలం తన పేరు మాత్రమే చెప్పగలుగుతుందని,ఆమెకు సంబంధించిన చిరునామా,పూర్తి వివరాలు తెలిసినవారు చిలకలగూడ పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు

## పోటీకి రెడీ అవుతున్న తోట

**గుంటూరు :** మాజీ ఐఏఎస్ అధికారి తోట చంద్రశేఖర్ తిరిగి యాక్టివ్ అయ్యేందుకు సిద్ధమయ్యారు. అయితే ఆయన ఏ పార్టీలో చేరతారన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. తోట చంద్రఖేశఖర్ బీఆర్ఎస్ ఏపీ అధ్యక్షుడిగా పనిచేశారు. ఇప్పుడు ఆ పార్టీలో దాదాపుగా లేరనే చెప్పాలి. తాజాగా తోట చంద్రశేఖర్ రెండు పార్టీల వైపు చూస్తున్నట్లు తెలిసింది. బీజేపీలో చేరడం, లేదా వైసీపీలో చేరడంపైనే ఆయన ఎక్కువగా ఫోకస్ పెట్టినట్లు తెలిసింది. జనసేనలో చేరే అవకాశం లేకపోవడంతో ఇక ఈ రెండు పార్టీల్లో ఏదో ఒక దానిలో చేరి వచ్చే ఎన్నికల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలని చూస్తున్నారు. అయితే రెండు పార్టీల నుంచి ఇంకా గ్రీన్ సిగ్నల్ రాలేద చిరంజీవితో సమావేశం తర్వాత... కొంత కాలం క్రితం మెగాస్టార్ చిరంజీవితో తోట చంద్రశేఖర్ సమాశమయ్యారు. తోట చంద్రశేఖర్ జనసేనలో చేరబోతున్నారన్న ప్రచారం గత కొంత కాలంగా జరుగుతుంది. తెలంగాణలో బీఆర్ఎస్ ఓటమి నేపథ్యంలో ఆయన బీఆర్ఎస్ అధ్యక్ష పదవికి రాజీనామా చేసి జనసేనలో చేరతారని జోరుగా ఊహాగానాలు వచ్చాయి. అందుకే చిరంజీవిని కలిశారని అనుకున్నారు. కానీ జనసేన నుంచి ఆయనకు సానుకూల స్పందన రాలేదని తెలిసింది. ఆయన సొంత మీడియాలో కూడా జనసేనకు వ్యతిరేకంగా వార్తలు వస్తున్న నేపథ్యంలో వైసీపీ లేదా బీజేపీలో చేరతారని తాజాగా ఆయన అనుచరులు చెబుతున్నారు.... తోట చంద్రశేఖర్ కాపు సామాజికవర్గం కావడంతో వైసీపీ కూడా ఆయన చేరిక పట్ల కొంత సానుకూలతగా ఉన్నట్లు తెలిసింది. గుంటూరు జిల్లాలోనే ఒక నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని తోట చంద్రశేఖర్ భావిస్తున్నారు. ఆ హామీ పార్టీ నాయకత్వం నుంచి లభిస్తే త్వరలోనే ఆయన చేరిక ఉంటుందని అంటున్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో బలమైన నేత అవసరం తోట చంద్రశేఖర్ సామాజికవర్గం పరంగా, ఆర్థికంగా బలమైన నేత కావడంతో ఆయన చేరికకు పెద్దగా అభ్యంతరాలు ఉండకపోవచ్చని అంటున్నారు. త్వరలోనే తోట చంద్రశేఖర్ చేరిక ప్రకటన వస్తుందని, తద్వారా వైసీపీకి కూడా కాపు సామాజికవర్గం నుంచి మరికొంత బలం చేకూరుతుందని ఆ పార్టీ నాయకత్వం భావిస్తున్నట్లు సమాచారం. అయితే జగన్ దీనిపై ఫైనల్ డెసిషన్ తీసుకోవాల్సి ఉంది.

## రెడ్కో డీఈ నివాసంలో ఏసీబీ సోదాలు

**హైదరాబాద్ :** తెలంగాణ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ (౧ఉఖీఇఆఅూ) డీఈ ముత్యం వెంకటరమణ నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. మాదాపూర్లోని ఆయన ఇంటితో పాటు మొత్తం 10కి పైగా ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు కొనసాగుతున్నాయి. డీఎస్పీ మాజి ఖాన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సోదాలు ఆదాయానికి మించిన ఆస్తుల కేసుకు సంబంధించినవిగా సమాచారం.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మార్కాపురం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం.. కారులో ఇరుక్కున్న వ్యక్తి

మార్కాపురం మండలం తిప్పాపాలెం ? చింతకుంట్ల గ్రామాల మధ్య ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వెళ్తున్న బొలెరో కారు ప్రమాదానికి గురికావడంతో అందులో ప్రయాణిస్తున్న ఓ వ్యక్తి కారులో ఇరుక్కుపోయాడు.ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే సహాయక చర్యలు చేపట్టి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది తీవ్రంగా శ్రమించి కారులో చిక్కుకున్న వ్యక్తిని సురక్షితంగా బయటకు తీశారు. అనంతరం అతడిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు.ప్రమాదానికి గల కారణాలు, గాయపడిన వారి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ప్రతి ఇంటికి ఆరు మొక్కలు పంపిణీ చేసిన పొన్నారం సర్పంచ్..





**మందమర్రి,జులై22(సూర్యరేఖ)**మందమర్రి మండలం పొన్నారం గ్రామపంచాయతీలో బుధవారం గ్రామ సర్పంచ్ పెంచాల మధు ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి పండ్ల,పూల మొక్కలను పంపిణీ చేశారు.ఒక్కో కుటుంబానికి మొత్తం ఆరు మొక్కలు అందజేసి వాటిని తప్పనిసరిగా నాటి సంరక్షించాలని గ్రామస్తులకు సూచించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...మొక్కల పెంపకం పర్యావరణ పరిరక్షణతో పాటు మానవ మనుగడకు ఎంతో అవసరమని అన్నారు.మొక్కలు స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను అందించడంతో పాటు గాలిలోని కార్బన్ డయాక్సైడ్‌ను తగ్గించి వాతావరణాన్ని పరిశుభ్రంగా ఉంచుతాయని తెలిపారు.అలాగే భూగర్భ జలాల పెరుగుదలకు, నేల సారాన్ని కాపాడటానికి,వర్షపాతం పెరగడానికి చెట్లు దోహదపడతాయని వివరించారు.పండ్లు, కూరగాయల ద్వారా ఆహార భద్రతకు తోడ్పడటమే కాకుండా, పచ్చని వాతావరణం మానసిక ప్రశాంతతను కలిగిస్తుందని ,పక్షులు,ఇతర జీవులకు ఆశ్రయం కల్పించి జీవవైవిధ్యాన్ని పరిరక్షిస్తుందని పేర్కొన్నారు.ప్రతి కుటుంబం మొక్కలను నాటి సంరక్షించాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెంచాల అమృత రాజలింగు,గ్రామ కార్యదర్శి హరీష్,ఫీల్డ్ అసిస్టెంట్ ఈద లింగయ్య,నీలం రవి,వేల్పుల రాజారాం, గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

# మెడికల్ బోర్డు ఫలితాలు రద్దు చేసి తిరిగి నిర్వహించాలి..





ఎఐటీయూసీ

**మందమర్రి,జూలై 22,(సూర్యరేఖ)**సింగరేణి కార్పొరేట్ మెడికల్ బోర్డు ఇటీవల వెల్లడించిన ఫలితాలను రద్దు చేసి,అర్హులైన అనారోగ్య కార్మికులకు న్యాయం జరిగేలా కొత్తగా మెడికల్ బోర్డు నిర్వహించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటీయూసీ) యాజమాన్యాన్ని కోరింది.ఈ మేరకు బుధవారం సింగరేణి వ్యాప్తంగా గనులు,వివిధ విభాగాల్లో అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. ఎఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య,ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ పిలుపు మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియాలోని కేకే--5 గని, కేకే ఓసీపీ,ఏరియా వర్క్‌షాప్,స్టోర్స్,సివిల్, సెక్యూరిటీ విభాగాలు,జీఎం కార్యాలయంలో నాయకులు వినతిపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ,వైస్ ప్రెసిడెంట్ భీమనాథుని సుదర్శన్,నాయకుడు కంది శ్రీనివాస్,లు మాట్లాడుతూ... సింగరేణి వ్యాప్తంగా సుమారు రెండు వేల మంది కార్మికులు చాలా కాలంగా మెడికల్ బోర్డు కోసం ఎదురుచూస్తున్నప్పటికీ,కేవలం 120 మందికి మాత్రమే పరీక్షలు నిర్వహించడం సమంజసం కాదన్నారు.బోర్డుకు ఎంపికైన వారిలో 28మందికి సకాలంలో సమాచారం అందకపోవడం వల్ల వారు హాజరుకాలేకపోయారని పేర్కొన్నారు.మెడికల్ బోర్డుకు హాజరైన 120మందిలో కేవలం 24మందిని మాత్రమే ఇన్వాలిడేషన్‌కు అర్హులుగా ప్రకటించడం కార్మికుల్లో తీవ్ర అసంతృప్తికి కారణమైందన్నారు. ముఖ్యంగా భూగర్భ గనుల్లో దశాబ్దాలుగా పనిచేస్తున్న కార్మికులు కీళ్ల నొప్పులు ,వెన్నెముక, శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నప్పటికీ,వారి ఆరోగ్య పరిస్థితిని పూర్తిస్థాయిలో పరిగణనలోకి తీసుకోలేదని ఆరోపించారు. గతంలో దరఖాస్తు చేసుకుని ఇంకా మెడికల్ బోర్డు కోసం ఎదురుచూస్తున్న కార్మికులందరికీ మరోసారి కార్పొరేట్ మెడికల్ బోర్డు నిర్వహించాలని, నిష్పాక్షికంగా పరీక్షలు నిర్వహించి అర్హులైన వారిని ఇన్వాలిడేషన్‌కు ఎంపిక చేసి,వారి కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏరియా నాయకులు సోమిశెట్టి రాజేశం,సీవీ రమణ,గోపతి సత్యనారాయణ, పెద్దపెల్లి బానయ్య,గాండ్ల సంపత్,రాజేష్ కుమార్ యాదవ్,ఎగ్గేటి రాజేశ్వర్ రావు,కలువల శ్రీనివాస్, పారిపెల్లి సంజీవ్ కుమార్,సృజన గీతిక,తోట వెంకటస్వామి,విక్రమ్ సింగ్‌తో పాటు పలువురు నాయకులు,కార్మికులు పాల్గొన్నారు.

## సర్ ప్రచార రథాన్ని ప్రారంభించిన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి




**మల్లాపూర్,జూలై22(సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెల్లం శ్రీనివాస్,నెమలి అనిల్,ల ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్--సర్ )కార్యక్రమంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన సర్ ప్రచార రథాన్ని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ నుండి ప్రారంభించారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...ప్రతి అర్హుడైన ఓటరు తన పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదై ఉందో లేదో తప్పకుండా పరిశీలించుకోవాలని సూచించారు.పేరు నమోదు,మార్పులు,చిరునామా సవరణలు, తొలగింపులు వంటి అవసరమైన సేవలను ఆగస్ట్ 3 లోగా పూర్తి చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రజలు ఎలాంటి అపోహలకు గురికాకుండా, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం తమ ఓటు హక్కును పరిరక్షించుకునేలా అవగాహన కల్పించడమే ఈ ప్రచార రథం ముఖ్యఉద్దేశమని పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ప్రతి కుటుంబాన్ని చేరుకుని ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై వివరాలు తెలియజేస్తూ ప్రజలను చైతన్యపరిచేందుకు ఈ ప్రచార రథం పనిచేస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కోర్డినేటర్ సింగిరెడ్డి ధన్ పాల్ రెడ్డి,మల్లాపూర్, శక్తిసాయినగర్ డివిజన్ అధ్యక్షులు జమీలాబేగం,ఎస్ వి.కృష్ణ,కాప్రా సాయిగౌడ్ ,కోయికూర బాలరాజ్,దంతూరి రాజు గౌడ్.చౌదర్పల్లి పర్వతాలు,ముజీబ్. కోయిలకొండ రాజేష్,టిల్లు ముదిరాజ్ ,శైలజ,బెల్లం గట్టయ్య,బెల్లం కృష్ణ,ఐలయ్య,ఏడల మనోహర్,మక్తాల బాలరాజ్, భానూరి నవీన్,నిర్మల జానీ,కమల్,సురేష్,జానీ భాయ్ పంజాల శ్రీను,సాయి పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయంలో వెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక వేడుకలు..



**మందమర్రి,జూలై22(సూర్యరేఖ)**వెలుగు మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పట్టణంలోని రెండో జోన్ 13వ వార్డు పరిధిలో ఉన్న పోచమ్మ ఆలయంలో బుధవారం భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పోచమ్మ తల్లికి అభిషేకం నిర్వహించి, సంప్రదాయబద్ధంగా ఓడి బియ్యం సమర్పించారు. మహిళలు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయడంతో ఆలయం భక్తులతో సందడిగా మారింది.పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమం భక్తి పారవశ్యంతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో వెలుగు సమాఖ్య సభ్యులతో పాటు స్థానిక మహిళలు,భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## రోడ్లపై పశువులను వదిలితే గోశాలకు తరలింపు..

క్యాతన్ పల్లి మున్సిపల్ కమిషనర్



**రామకృష్ణాపూర్,జూలై22(సూర్యరేఖ)** పట్టణంలో ఆవులు,గేదెలను యథేచ్ఛగా రోడ్లపై వదిలివేయడంతో పాదచారులు,వాహనదారులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని క్యాతన్ పల్లి పురపాలక సంఘం కమిషనర్ ఎన్.మురళీకృష్ణ తెలిపారు.ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ...పట్టణంలోని ప్రధాన రహదారులు,వీధుల్లో విచ్చలవిడిగా సంచరిస్తున్న పశువుల కారణంగా రాకపోకలకు తీవ్ర అంతరాయం కలగడంతో పాటు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో పశువుల యజమానులు ఈ ప్రకటన విడుదలైన రోజు నుంచి మూడు రోజుల్లోగా తమ ఆవులు, గేదెలను ఇంటి ఆవరణలోనే ఉంచుకోవాలని సూచించారు.నిర్దేశించిన గడువులోగా చర్యలు తీసుకోని యజమానుల పశువులను క్యాతన్ పల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్వాధీనం చేసుకుని గోశాలలకు తరలిస్తామని కమిషనర్ హెచ్చరించారు.ప్రజల భద్రత దృష్ట్యా పశువుల యజమానులు మున్సిపాలిటీకి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఐపీఎస్ కల్మేశ్వర్ షింగేనవర్ చేతుల మీదుగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ విజేతలకు సర్టిఫికెట్లు,పతకాల ప్రదానం..

1212మంది విద్యార్థుల కరాటే ప్రదర్శనకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ గుర్తింపు..

ఉచిత కరాటే శిక్షణ అందిస్తున్న కోచ్ నవీన్ నాయక్ సేవలను ప్రశంసించిన ఐపీఎస్ అధికారి



**హైదరాబాద్,జూలై22 (సూర్యరేఖ)**గత ఏప్రిల్ 26న గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో 1212మంది విద్యార్థులు 20నిమిషాల పాటు నిరంతరాయంగా బేసిక్ కరాటే ప్రదర్శన ఇచ్చి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించారు.ఈరికార్డు సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు,పతకాల పంపిణీ కార్యక్రమం శివరాంపల్లిలోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జాతీయ పోలీస్ అకాడమీలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నవీన్ నాయక్ కరాటే అకాడమీకి చెందిన నిగ్న సింహారెడ్డి,యశ్విత,చందన,దినేశ్వర్ అనే నలుగురు విద్యార్థులు గిన్నిస్ వరల్డ్ రికార్డులో భాగస్వాములై సర్టిఫికెట్లు,పతకాలను అందుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐపీఎస్ అధికారి, డిప్యూటీ డైరెక్టర్(టి.ఏ.సి)కల్మేశ్వర్ షింగేనవర్ హాజరై విద్యార్థులకు సర్టిఫికెట్లు, పతకాలను ప్రదానం చేశారు.గౌరవ అతిథిగా లచిరాం నాయక్,ప్రధాన కోచ్ నవీన్ నాయక్ పాల్గొన్నారు ఈ సందర్భంగా కల్మేశ్వర్ షింగేనవర్ మాట్లాడుతూ... విద్యార్థుల క్రమశిక్షణ,పట్టుదల, కృషిని అభినందించారు.పిల్లల్లోని దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు రామంతపూర్‌లోని కామాక్షిపురం ప్లే గ్రౌండ్‌లో ఉచితంగా కరాటే శిక్షణ అందిస్తున్న కోచ్ నవీన్ నాయక్ సేవలను ప్రత్యేకంగా ప్రశంసించారు. అలాగే భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి విజయాలు సాధించాలని విద్యార్థులకు ఆకాంక్షించారు.

# నల్ల బ్యాడ్జీలతో కేంద్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ నిరసన..

**మందమర్రి,జూలై22(సూర్యరేఖ)** కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ మందమర్రి పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి ఆందోళన చేపట్టారు.పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మంద తిరుమల్ రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి పాల్గొని కేంద్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా తప్పుబట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఢిల్లీలో కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా కోరుతూ శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న యువత, మహిళలపై లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు.ఆ నిరసనకు సంఘీభావంగా ధర్నాలో పాల్గొన్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీలను అరెస్టు చేయడాన్ని ఖండించారు.అలాగే పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణతో పాటు ఇతర కాంగ్రెస్ ఎంపీలతో కేంద్ర ప్రభుత్వం అనుచితంగా వ్యవహరించిందని ఆరోపించారు.నీట్ పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రత్యర్థులపై ప్రయోగించడం,రాష్ట్రాల హక్కులను హరించడం తగదని పేర్కొన్నారు.విద్యార్థులు,యువత



ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని,పేపర్ లీకేజీ వ్యవహారంలో బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు ఉద్యమం ఆగదని నాయకులు స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పుల్లూరి లక్ష్మణ్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పైడిమల్ల నర్సింగ్, డీసీసీ కార్యదర్శి గోపతి భానేష్,బండి సదానందం యాదవ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ,అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా చలో లోక్ భవన్ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ కాంగ్రెస్ నాయకులు




**హబ్సిగూడ,జూలై22(సూర్యరేఖ)**నీట్ ప్రశ్నాపత్రం లీక్ ఘటనకు వ్యతిరేకంగా ప్రధానమంత్రి నివాసం వద్ద నిరసన తెలిపిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ,కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీలను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ)అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చిన పిలుపు మేరకు నిర్వహించిన "చలో లోక్ భవన్"ముట్టడి కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర రెడ్డి, రామంతాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి,కంటెస్టెడ్ కార్పొరేటర్ తవిడబోయిన గిరిబాబు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుర్వి మురళిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం వెంటనే సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న వారిని ఉపేక్షించరాదని,విద్యా వ్యవస్థలో పారదర్శకతను నెలకొల్పాలని కోరారు.అలాగే రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీల అరెస్టును




తీవ్రంగా ఖండిస్తూ,ప్రజాస్వామ్య హక్కులను అణచివేసే చర్యలను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ సహించదని స్పష్టం చేశారు.

# జవహర్‌నగర్ డంపింగ్ యార్డును శాశ్వతంగా తొలగించాలి:

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**

**ఎన్నికల హామీ మేరకు డంపింగ్ యార్డు ఎత్తివేతపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**ఈనెల 26న పర్యావరణం,ఆరోగ్యం,జీవించే హక్కుపై మేధావుల సదస్సును విజయవంతం చేయాలని పిలుపు..**

**మల్కాజ్గిరి,జూలై22(సూర్యరేఖ)** జవహర్‌నగర్ రాంకీ డంపింగ్ యార్డును శాశ్వతంగా తొలగించి పరిసర ప్రాంత ప్రజలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని కల్పించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్ సోమాజిగూడలో జవహర్‌నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ చైర్మన్ షేక్ షావలి,కన్వీనర్ ఉమామహేష్ అధ్యక్షతన నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.గత 25 సంవత్సరాలుగా డంపింగ్ యార్డు వల్ల గాలి, నీరు,నేల తీవ్రంగా కలుషితమై ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.శాస్త్రవేత్తల సూచనలు,ప్రజాసంఘాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని శాస్త్రీయ విధానంలో డంపింగ్ యార్డును పూర్తిగా తొలగించాలని సూచించారు.ప్రజల ఆందోళనలు, భయాలను తొలగించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొంటూ,నిర్లక్ష్యం ప్రదర్శిస్తే బాధిత ప్రజలు చేపట్టే ఉద్యమాలకు ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.సమావేశంలో కమిటీ గౌరవ సలహాదారు రావల్ కోల్ నర్సింహ్మాగౌడ్‌తో పాటు సీపీఎం,సీపీఐ(ఎంఎల్),ఆమ్ ఆద్మీ పార్టీ, బహుజన సత్తా,బహుజన రక్షణసమితి, టీయూజేఏసీ,ప్రజా నాట్యమండలి,ఐఎఫ్‌టీయూ, పీఓడబ్ల్యూ తదితర రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొని డంపింగ్ యార్డు శాశ్వత ఎత్తివేతకు మద్దతు ప్రకటించారు .అనంతరం కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో ఈనెల 26న కీసర






సర్కిల్ పరిధిలోని జవహర్‌నగర్ స్వర్ణాంధ్రా డీఎన్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న"పర్యావరణం ఆరోగ్య భద్రత జీవించే హక్కు"అంశంపై మేధావులు,విద్యావేత్తల సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సదస్సును ప్రజలు,ప్రజాసంఘాలు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## వృత్తి శిక్షణ కోర్సులకు ట్రైనర్ల నుంచి దరఖాస్తుల ఆహ్వానం..

**మందమర్రి,జూలై22(సూర్యరేఖ)**సింగరేణి సేవా సమితి,మందమర్రి ఏరియా ఆధ్వర్యంలో నిర్వహించనున్న వృత్తి శిక్షణ కోర్సులకు శిక్షకులుగా పనిచేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) సీహెచ్.అశోక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.మూడు నెలల వ్యవధితో నిర్వహించే టైలరింగ్,ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్ కోర్సులతో పాటు,రెండు నెలల కాలపరిమితి గల కంప్యూటర్ డీటీపీ కోర్సుకు శిక్షకులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత రంగంలో అర్హతలు,అనుభవం కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తుతో పాటు విద్యార్హతల ధ్రువపత్రాలు, అనుభవ పత్రం,సంబంధిత కోర్సు అర్హత ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు ప్రతులు,రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలను సమర్పించాలని సూచించారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను అవసరమైన పత్రాల జిరాక్స్ ప్రతులతో కలిసి మందమర్రి జీఎం కార్యాలయంలోని జీఎం పీఏ సెక్షన్‌లో ఈనెల 30వ తేదీలోగా సమర్పించాలని తెలిపారు.ఎంపికైన శిక్షకులు సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే వృత్తి శిక్షణ కార్యక్రమాల్లో అభ్యర్థులకు శిక్షణ అందించనున్నట్లు వెల్లడించారు.

## రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ కాంగ్రెస్ నిరసన..



**మంచిర్యాల,జూలై22(సూర్యరేఖ)** భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని కేంద్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసిందని ఆరోపిస్తూ మంచిర్యాల గాంధీపార్క్‌లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఏఐసీసీ,పీసీసీ,మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముల నరేష్, మేయర్ మాట్లాడుతూ...ఢిల్లీలో నీట్ పేపర్ లీకేజీ అంశంపై విద్యార్థులు నిర్వహించిన శాంతియుత నిరసనపై కేంద్ర ప్రభుత్వం లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు.విద్యార్థులకు మద్దతుగా నిలిచిన ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీలను అరెస్టు చేయడం ద్వారా ప్రజాస్వామ్య గొంతుకను అణిచివేసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.నీట్ పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్పొరేటర్లు,మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్,ఎన్‌ఎస్‌యూఐ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ఆవరణలో చెట్ల మొక్కలను నాటిన సిఐ సైదానాయక్...



**నిజాంపేట,జూలై22(సూర్యరేఖ)**వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా బుధవారం నిజాంపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిం చారు. రామాయంపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సైదానాయక్, నిజాంపేట సబ్-ఇన్‌స్పెక్టర్ రాజేష్,ఎంపీడీఓ రాజి రెడ్డి,పోలీస్ సిబ్బంది కలిసి సుమారు 20మొక్కలను నాటారు.ఈ సందర్భంగా సీఐ సైదానాయక్ మాట్లాడుతూ.. .పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో కీలకమని తెలిపారు. హరితహారం కార్యక్రమం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు,ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. భావితరాలకు స్వచ్ఛమైన,ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి పౌరుడు బాధ్యతగా మొక్కల సంరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ శ్రీనివాస్,కార్యదర్శి సరితాదేవి,కానిస్టేబుల్ ప్రకాష్, రైటర్ రాజు,ఫీల్డ్ అసిస్టెంట్ తిరుమల్,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మైనారిటీ గురుకుల సొసైటీలో అవుట్సోర్సింగ్ ఉద్యోగుల తొలగింపుపై ఆందోళన..

**తక్షణమే సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకోవాలని**

**ఉద్యోగ సంఘాల విజ్ఞప్తి..**



**నాంపల్లి,హైదరాబాద్,జూలై 22(సూర్యరేఖ)** తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీలో ఇటీవల స్టాఫ్ నర్సులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లులు,జూనియర్ లెక్చరర్లు, అలాగే సమ్మర్ సెలవుల సమయంలో వార్డెన్లు, హౌస్కీపింగ్,కుకింగ్ స్టాఫ్ తదితర అవుట్సోర్సింగ్ ఉద్యోగులను విధుల నుంచి తొలగిస్తున్న తీరుపై తెలంగాణ రాష్ట్ర మైనారిటీ నాన్ టీచింగ్ ఉద్యోగుల సంఘం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిందని తెలంగాణ రాష్ట్ర మైనారిటీ నాన్ టీచింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మహమ్మద్ రాజమ్మద్ పేర్కొన్నారు.ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం సమ్మర్ సెలవుల సమయంలో అవుట్సోర్సింగ్ ఉద్యోగులను విధుల నుంచి తొలగించడం వల్ల వందలాది కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని సంఘం తెలిపారు.ఉద్యోగులను తొలగించే సమయంలో వారి కుటుంబాల జీవనోపాధి,పిల్లల భవిష్యత్తును పరిగణనలోకి తీసుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఆ సమయంలో ఉద్యోగులను తొలగించడం వల్ల ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులు ఏ విధంగా వినియోగించబడుతున్నాయనే విషయంపై స్పష్టత ఇవ్వాలని సంఘం డిమాండ్ చేసింది.ఉద్యోగుల తొలగింపులు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారమా,లేక పరిపాలనా నిర్ణయాల మేరకే జరిగాయా అనే అంశంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని సంఘం విజ్ఞప్తి చేసింది.ఇతర ప్రభుత్వ విద్యాసంస్థల్లో కనిపించని విధంగా మైనారిటీ గురుకుల సొసైటీలో మాత్రమే ఇటువంటి చర్యలు కొనసాగడం పలు సందేహాలకు తావిస్తోందని పేర్కొంది.హెడ్ ఆఫీస్ పరిపాలనలో పారదర్శకత పెంచాలని,పెన్షన్ పొందుతున్న రిటైర్డ్ ఉద్యోగులను అవుట్సోర్సింగ్ పేరుతో కొనసాగించే విధానాన్ని పునః సమీక్షించాలని సంఘం కోరింది.ఇప్పటికే సేవలందిస్తున్న యువ ఉద్యోగులను తొలగించడం కంటే అర్హులైన నిరుద్యోగ మైనారిటీ యువతకు అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది.మైనారిటీ గురుకుల సొసైటీలో పరిపాలనను మరింత పారదర్శకంగా ,జవాబుదారీ తనంతో నిర్వహించేలా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తక్షణమే జోక్యం చేసుకుని బాధిత అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు.ఉద్యోగుల తొలగింపులపై సమగ్ర సమీక్ష నిర్వహించి,వారి ఉపాధి భద్రతను కాపాడే నిర్ణయాలు తీసుకోవాలని సంఘం అధ్యక్షుడు మహమ్మద్ రాజమ్మద్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# సర్ కార్యక్రమంలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన బీఎల్వోకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఘన సన్మానం





**ఉప్పల్,జూలై22(సూర్యరేఖ)** ప్రత్యేక ఓటరు జాబితా సవరణసర్ (సర్) కార్యక్రమంలో అత్యుత్తమ పనితీరు కనబరిచి అత్యధిక శాతం నమోదు సాధించిన మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నెహ్రూనగర్కు చెందిన బూత్ లెవల్ ఆఫీసర్(బీఎల్వో)ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఘనంగా సన్మానించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేసే ఓటరు నమోదు ప్రక్రియలో విశేష సేవలు అందించినందుకు ఎమ్మెల్యే అభినందనలు తెలియజేసి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా,నిష్పక్షపాతంగా నిర్వహించడంలో బీఎల్వోల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించడం, అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరు జాబితాలో నమోదు చేయడం,మార్పులు,చేర్పులు,తొలగింపులను ఖచ్చితత్వంతో పూర్తి చేయడం వంటి బాధ్యతలను బీఎల్వోలు ఎంతో నిబద్ధతతో నిర్వహిస్తున్నారని కొనియాడారు.ప్రభుత్వం చేపట్టిన సర్ కార్యక్రమం విజయవంతం కావడంలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న బీఎల్వోల కృషి ప్రశంసనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి అత్యుత్తమ ఫలితాలు సాధించిన అధికారులను సన్మానించడం ద్వారా ఇతరులకు కూడా ప్రేరణ కలుగుతుందని అన్నారు.ఇదే సేవా స్ఫూర్తితో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ ప్రభుత్వ లక్ష్యాల సాధనలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. సన్మానం అందుకున్న బీఎల్వో మాట్లాడుతూ...తన పనితీరును గుర్తించి సత్కరించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో కూడా ఇదే అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు,స్థానిక నాయకులు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## నిర్ణీత సమయంలో ఎన్యుమరేషన్ ఫారాలు బీఎల్వోలకు అందజేయాలి:

**మాజీ కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్ ముదిరాజ్**

**ఎస్ఐఆర్ ప్రక్రియలో సహాయక కేంద్రాలు సమర్థంగా పనిచేయాలి..**

**బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపు**



**ఉప్పల్,జూలై22(సూర్యరేఖ)** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలంటే ప్రజలు తమకు అందిన ఎన్యుమరేషన్ ఫారాలను నిర్ణీత గడువులోపు పూర్తిచేసి బూత్ లెవల్ అధికారులకు(బీఎల్వోలు)లేదా బూత్ లెవల్ ఏజెంట్లకు (బీఎల్ఏలు) తప్పనిసరిగా అందజేయాలని చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ మాజీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతప్రవీణ్ ముదిరాజ్ కోరారు. మంగళవారం ఉప్పల్ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ రాధిక గుప్తా,ఐఏఎస్ను కలిసి ఆమె తన ఎన్యుమరేషన్ ఫారాన్ని అధికారికంగా సమర్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతి,ప్రజలకు అందుతున్న సేవలు,సహాయక కేంద్రాల నిర్వహణ తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. అనంతరం బన్నాల గీతప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ...ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పారదర్శకం గా,ఎలాంటి అవాంతరాలు లేకుండా పూర్తయ్యేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు.బీరప్పగడ్డ,చిల్కానగర్ డివిజన్లలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు .ప్రతి ఓటరికి ఎన్యుమరేషన్ ఫారం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, వాటిని సక్రమంగా పూరించి తిరిగి బీఎల్వోలకు అందజేసే విషయంలో ప్రజలకు అవగాహన కల్పించాలని పార్టీ శ్రేణులకు సూచించారు.ఎస్ఐఆర్ సహాయక కేంద్రాలు ప్రజలకు అందుబాటులో ఉండి సమర్థవంతంగా పనిచేయాలని,అక్కడికి వచ్చే ప్రతి ఒక్కరికి అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని అధికారులను కోరారు.ప్రజలు చివరి తేదీ వరకు వేచి చూడకుండా తమకు అందిన ఎన్యుమరేషన్ ఫారాలను వెంటనే పూర్తిచేసి నిర్ణీత సమయంలో బీఎల్వోలకు లేదా బీఎల్ఏలకు అందజేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు ,కార్యకర్తలు, సహాయక కేంద్రాల ప్రతినిధులు,ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎల్నినో ప్రభావం నేపథ్యంలో తాగునీటి సరఫరాపై యాక్షన్ ప్లాన్..



**నిజాంపేట,జూలై 22(సూర్యరేఖ)**ఎల్నినో ప్రభావం నేపథ్యంలో మండలంలో ఎక్కడా తాగునీటి సరఫరాకు అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని నిజాంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాజిరెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో అన్ని గ్రామపంచాయతీల కార్యదర్శులు ,మిషన్ భగీరథ హెల్పర్లు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్,ఇన్చార్జి మంత్రి ఆదేశాల మేరకు మండలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా సమగ్ర యాక్షన్ ప్లాన్ రూపొందించారు. రానున్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రతి గ్రామంలో అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచించారు.ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని,ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే స్పందించి పరిష్కరించేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో ఆదేశించారు. సమావేశంలో తాగునీటి నిర్వహణ,ప్రత్యామ్నాయ నీటి వనరుల వినియోగం,అత్యవసర చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## గొరిల్లా వేషంతో కోతులకు చెక్..రాంపూర్లో పారిశుద్ధ్య కార్మికుడి వినూత్న ప్రయత్నం



**నిజాంపేట,జూలై22(సూర్యరేఖ)**మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో కోతుల బెడదతో ఇబ్బందులు పడుతున్న గ్రామస్థులకు ఉపశమనం కల్పించేందుకు గ్రామ పారిశుద్ధ్య కార్మికుడు రమేష్ వినూత్న ఆలోచనతో ముందుకొచ్చాడు.గొరిల్లా వేషధారణలో గ్రామ వీధుల్లో సంచరిస్తూ కోతులను బెదిరించి గ్రామం నుంచి తరిమికొట్టే ప్రయత్నం చేశాడు.రమేష్ చేసిన ఈ వినూత్న ప్రయత్నం గ్రామస్థుల దృష్టిని ఆకర్షించడంతో పాటు ప్రశంసలు అందుకుంది.కొంతకాలంగా కోతుల వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా,వాటిని హాని కలగకుండా తరిమేందుకు ఈ విధానాన్ని అనుసరించినట్లు తెలిపారు.రమేష్ చేసిన ప్రయత్నంతో కోతుల సంచారం కొంత మేర తగ్గిందని గ్రామస్థులు పేర్కొన్నారు.

## విద్యుత్ ఆర్టిజన్ల ముందస్తు అరెస్టు..



**నిజాంపేట,జూలై 22 (సూర్యరేఖ)** నిజాంపేట మండల కేంద్రంలో విద్యుత్ ఆర్టిజన్లను పోలీసులు బుధవారం ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఆర్టిజన్ల సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్లోని ఎస్పీడీసీఎల్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాకు వెళ్తున్న క్రమంలో ఈ చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆర్టిజన్లు మాట్లాడుతూ...అరెస్టులకు భయపడేది లేదని,తమ న్యాయమైన సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తమ డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు.

## రైలు నుంచి జారిపడి యువకుడి దుర్మరణం..



**మందమర్రి,జూలై22(సూర్యరేఖ)**మందమర్రి రైల్వే స్టేషన్ సమీపంలో రైలు నుంచి ప్రమాదవశాత్తు జారిపడిన ఓ యువకుడు మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది.రైల్వే పోలీసుల కథనం మేరకు, బీహార్ రాష్ట్రానికి చెందిన మణి భూషణ్ కుమార్ (22)రప్తిసాగర్ ఎక్స్ప్రెస్లో కేరళకు వెళ్తున్నాడు.రైలు మందమర్రి రైల్వే స్టేషన్ వద్దకు చేరుకున్న సమయంలో అతడు ప్రమాదవశాత్తు కిందపడటంతో తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు.అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు మంచిర్యాల ఆర్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ సంపత్ తెలిపారు.

# ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పోరాటం నిరంతరం కొనసాగుతుంది..





**ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ**

**ఉప్పల్ రింగ్ రోడ్డులో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ శ్రేణులు**

**ఉప్పల్,జూలై22(సూర్యరేఖ)** ఏఐసీసీ పిలుపు మేరకు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ,ఇతర ప్రతిపక్ష నాయకుల అరెస్టును ఖండిస్తూ,నీట్ పేపర్ లీక్‌కు బాధ్యత వహించి కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన "ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం"కార్యక్రమంలో ఉప్పల్ సర్కిల్ కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజాస్వామ్య విలువలు,రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడుతుంది. నిర్బంధాలు,బెదిరింపులతో ప్రజల గొంతును అణచివేయలేరు. ఈ కార్యక్రమంలో ఉప్పల్,చిలకనగర్,బీరప్పగడ్డ, రామంతాపూర్ ,హబ్సిగూడ వెంకట్ రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షులు,డీసీసీ ఉపాధ్యక్షులు బొప్పనపల్లి సుధాకర్ రెడ్డి , హబ్సీగూడ డివిజన్ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ కుమార్ రెడ్డి , జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు గణేష్ నాయక్, హబ్సీగూడ డివిజన్ మాజీ అధ్యక్షులు గన్నారం విజయ్ కుమార్, సీనియర్ నాయకులు చింతల బాబురావు,మురళీ కృష్ణముదిరాజ్,రాజునాయక్, కిషన్ నాయక్,గుండు రాజన్న,మాలునాయక్,గంగా యాదవ్,వాసునాయక్, సాయికుమార్, సాయి కిరణ్, సుమన్ నాయక్,మహబూబ్,శివ తదితరులు పాల్గొన్నారు.బీరప్పగడ్డ డివిజన్ అధ్యక్షులు ఆగం రెడ్డి,వెంకట్ రెడ్డినగర్ డివిజన్ ప్రెసిడెంట్ నామ్ రాజిరెడ్డి,రామంతపూర్ డివిజన్ ప్రెసిడెంట్ సందీప్, వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్,ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ పటేల్,సీనియర్ నాయకులు బాలయ్య బాబు,రాజేష్ ముదిరాజ్,ఉప్పల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగంపల్లి రామ కృష్ణ,ఉప్పల్ డివిజన్ ప్రెసిడెంట్ ఈగ ఆంజనేయులు ముదిరాజ్,బజారు జగన్నాథ్ గౌడ్, తుమ్మల దేవిరెడ్డి,అశోక్, బజారు నవీన్ గౌడ్,అలీం, సత్తి రెడ్డి,మా శెట్టి రాఘవేంద్ర, పూజారి హనుమంతు,అన్వర్,అఫ్జల్,ప్రశాంత్ రెడ్డి,రంగుల శేఖర్, చిలకనగర్ డివిజన్ కొంపల్లి బాలరాజ్, చైతన్య గౌడ్,అమర్,మంచాల రఘు,డేవిడ్,తూర్పాటి జంగయ్య, గవ్వల సంతోష్,శ్రవణ్,దుర్గ,బాలచందర్ గౌడ్,రమేష్ గౌడ్, రాముగౌడ్, భీమ్ రాజ్,సాయిలు, గీత,సుశీల,నవాబ్,బాబు,అనూప్ చారి, వంశి, అమరేశ్వరి,శోభారెడ్డి,సమతతో పాటు ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లకు చెందిన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్.ఐ.ఆర్ ఎన్యూమరేషన్ ఫారమ్ పంపిణీ ఓటర్ల అవగాహన కార్యక్రమం..



**సికింద్రాబాద్,జులై22(సూర్యరేఖ)** సీతాఫల్మండి రవీందర్ నగర్ కమ్యూనిటీ హాల్ ప్రాంతంలోని బూత్ నెం.189 ఎస్.ఐ.ఆర్ ఎన్యూమరేషన్ ఫారమ్‌లను ఇంటింటికీ పంపిణీ చేశారు.సంబంధిత,జిహెచ్ఎంసి సూపర్వైజర్ సయ్యద్ హుస్సేన్,బి.ఎల్.ఓ శ్రీధర్,జి.వినోద్ కుమార్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మరిపల్లి రవి,తీవ్ర అభ్యంతరాలు నవీన్,రవిశాస్త్రికలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జి.చంద్రశేఖర్, ఓటర్లకు ఎస్.ఐ.ఆర్ ఫారమ్‌లను ప్రజలకు ఎలా సరిగ్గా పూరించాలి,ఎలా సమర్పించాలి అనే విషయాలపై అవగాహన కల్పించాను.అలాగే ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ యొక్క ప్రాముఖ్యతను వివరించి,ప్రతి ఓటరు తమ వివరాలను ఖచ్చితంగా,సరైన సమాచారంతో ఫారమ్‌లో నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జి.ఎస్.ఆర్ టీమ్ సభ్యులు,బిఆర్ఎస్ కార్యకర్తలు,చుల్కుగా పాల్గొన్నారు.

## హనుమాన్ నిర్మాత నిరంజన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గడ్డం రవికుమార్,హీరో నరేన్



**హైదరాబాద్,జూలై22(సూర్యరేఖ)**ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత, హనుమాన్ చిత్ర నిర్మాత నిరంజన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రముఖసామాజిక కార్యకర్త గడ్డం రవికుమార్,హీరో నరేన్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలుగు సినీ పరిశ్రమకు హనుమాన్ వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాన్ని అందించిన నిరంజన్ రెడ్డి,ప్రస్తుతం సాయి దుర్గ తేజ్ హీరోగా తెరకెక్కిన ఎస్ వైజి.(సంబరాల ఎటు గట్టు)చిత్రాన్ని కూడా నిర్మించారని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మరెన్నో ప్రతిష్టాత్మక చిత్రాలను నిర్మిస్తూ తెలుగు సినీ పరిశ్రమకు విశిష్ట సేవలందించాలని ఆకాంక్షించారు. నిర్మాతగా మరిన్ని విజయాలు సాధిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,ఆయురారోగ్యాలు,ఐశ్వర్యం, సుఖసంతోషాలతో నిండి దీర్ఘాయుష్షుతో జీవించాలని భగవంతుడిని ప్రార్థిస్తూ నిరంజన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి..






**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,జూలై22(సూర్యరేఖ)**ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సి.ఐ. రవీందర్ తో కలిసి సందర్శించి భద్రతా చర్యలలో భాగంగా సి.సి.కెమెరాల ఏర్పాటు,భోజనశాల, వంటశాల,అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...బాలికల భద్రత దృష్ట్యా సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని,ఈ క్రమంలో పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలతో కూడిన ఆహారం,శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు.ఇంటర్మీడియట్ బి.పి.సి. విద్యార్థులతో మాట్లాడుతూ విద్యా బోధన నాణ్యత పై వివరాలు అడిగి తెలుసుకున్నారు.మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ తో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణను పరిశీలించారు.అనంతరం మందమర్రి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ, బెల్లంపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణ,భూభారతి,సాదా బైనమా, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి భూభారతి,సాదా బైనమా, రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం బెల్లంపల్లి సబ్ కలెక్టర్, కాసిపేట మండల తహసిల్దార్ సునీల్, సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ తో కలిసి కాసిపేట ప్రాంతంలో సింగరేణి నూతన ఓపెన్ కాస్ట్ కొరకు స్థల పరిశీలన చేశారు.అనంతరం తాండూర్ మండల తహసిల్దార్ జ్యోత్స్న,సింగరేణి సంస్థ గోలేటి ఏరియా జనరల్ మేనేజర్, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణలతో కలిసి తాండూర్ ప్రాంతంలో స్థల పరిశీలన చేశారు.ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ ఓటరు వివరాల నమోదు పూర్తి చేయాలి:

**ఎంఆర్వో కార్యాలయంలో ఎస్ఐఆర్ సమీక్ష సమావేశం**



**బెల్లంపల్లి,జూలై22(సూర్యరేఖ)**బెల్లంపల్లి ఎంఆర్వో కార్యాలయంలో నిర్వహించిన ఎస్ఐఆర్ సమీక్ష సమావేశంలో సబ్ కలెక్టర్ చంద్రయ్య, తహసీల్దార్ కృష్ణ,సూపరింటెండెంట్‌తో కలిసి మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి రమేష్, మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, కాంగ్రెస్ సేవాదళ్ మాజీ జిల్లా అధ్యక్షుడు బండి రాము, సీనియర్ నాయకుడు జాన్ సుందర్,నీలి కృష్ణ,సబ్ తహసిల్దార్ పాల్గొన్నారు .సమావేశంలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు.అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను నమోదు చేసుకోవాలని,అవసరమైన పత్రాలను సమర్పించి గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులు,నాయకులు సూచించారు.ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధ హక్కు కావడంతో ఎవరూ ఈ అవకాశాన్ని నిర్లక్ష్యం చేయవద్దని కోరారు

## ఢిల్లీలో రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీల అరెస్టును ఖండించిన కాంగ్రెస్ నేత గజరే కిషన్ .

**నాంపల్లి,హైదరాబాద్,జూలై 22(సూర్యరేఖ)** ఢిల్లీలో ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేకుండా విద్యార్థులు తమ హక్కుల కోసం ఉద్యమించారని, అలాంటి విద్యార్థులపై పాశవికంగా దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని కాంగ్రెస్ పార్టీ జియాగూడ డివిజన్ అధ్యక్షులు గజరే కిషన్ అన్నారు.వందలాది మంది విద్యార్థులు గాయపడి ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని,మరి కొందరు అదృశ్యమయ్యారని వారి తరఫున పోరాడేందుకు రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీలు ముందుకు వచ్చారని వారి అరెస్టును ఖండిస్తూ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు.ఈ సందర్భంగా గజరే కిషన్ మాట్లాడుతూ...నీట్ పరీక్షల వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ పై



తీవ్ర విమర్శలు గుప్పించారు.నీట్ పరీక్షలను పల్లీ బఠాణీల మాదిరిగా అమ్మేశారని,లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం చెలగాటం ఆడింది" అని మండిపడ్డరు .ప్రజాస్వామ్యంలో నిరసన తెలియజేయడం ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కుఅని స్పష్టం చేశారు.నీట్ వ్యవహారానికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశా ఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ను వెంటనే బర్తరఫ్ చేయాలని,కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును కాపాడే చర్యలు తీసుకోవాలని గజరే కిషన్ కేంద్రాన్ని కోరారు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23, Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713

# పార్సిగుట్టలో అక్రమ నిర్మాణాలకు అండగా రాజకీయ పార్టీలు.

-పర్మిషన్ ఒకలాగా నిర్మాణం మరోలాగా..

-అక్రమ కట్టడంతో స్థానికుల్లో తీవ్ర అభ్యంతరాలు..

-ముషీరాబాద్ జిహెచ్ఎంసి ఆదాయానికి భారీ గండి..




**ముషీరాబాద్,జూలై22(సూర్యరేఖ)** హైదరాబాద్,ముషీరాబాద్ సర్కిల్ పరిధి పార్సిగుట్ట బాపూజీ నగర్‌లో భవననిర్మాణ నిబంధనలను ఉల్లంఘిస్తూ అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. అనుమతులు ఒక విధంగా తీసుకుని,నిర్మాణాలు మాత్రం మరో విధంగా చేపడుతూ అదనపు అంతస్తులు నిర్మిస్తున్నారని వారు పేర్కొంటున్నారు. పట్టణ ప్రణాళిక(టౌన్ ప్లానింగ్)అధికారుల కంటి ముందే ఈ నిర్మాణాలు సాగుతున్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని స్థానికులు విమర్శిస్తున్నారు. మున్సిపల్ నిబంధనల ప్రకారం వదలాల్సిన సెట్‌బ్యాక్‌లు పాటించకుండా పిల్లర్లు నిర్మించడం, నాణ్యతా ప్రమాణాలు,ఇంజినీరింగ్ పర్యవేక్షణ లేకుండానే భవనాలు నిర్మిస్తున్నారని ఆరోపించారు. దీంతో భవిష్యత్తులో సమీప భవనాలు,ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సాధారణ ప్రజలు చిన్న ఇల్లు నిర్మించుకోవడానికే కఠిన నిబంధనలు అమలు చేసే అధికారులు,బాపూజీ నగర్‌లో బహిరంగంగా జరుగుతున్న ఉల్లంఘనలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించిన భవనాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు బాధ్యులపై కూడా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## విద్యార్థులపై పోలీసుల చర్యను ఖండిస్తూ కాంగ్రెస్ రాస్తారోకో..



**బెల్లంపల్లి,జూలై22(సూర్యరేఖ)** ఢిల్లీలో నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులు,లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై పోలీసులు లాఠీచార్జి చేయడం, బాష్పవాయువు ప్రయోగించడాన్ని ఖండిస్తూ బెల్లంపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఏఐసీసీ,పీసీసీ,డీసీసీ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే గడ్డంవినోద్ వెంకటస్వామి పిలుపుతో చేపట్టిన ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాశిపాక రాజేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు,పీసీసీ సభ్యుడు చిలుముల శంకర్,డీసీసీ ప్రధాన కార్యదర్శి రొడ్డ శారద,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బండి రాము పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను అణచివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి నైతిక బాధ్యత స్వీకరించి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాస్తారోకో నిర్వహించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీ బాలుర హాస్టల్‌కు చేరిన చుక్కల దుప్పి..

సురక్షితంగా అడవిలోకి తరలింపు





**చెన్నూర్,జూలై 22(సూర్యరేఖ)** కుక్కలు వెంటాడడంతో దారి తప్పిన ఓ చుక్కల దుప్పి బుధవారం ఉదయం భీమారం మండలంలోని బీసీ బాలుర హాస్టల్ ఆవరణలోకి చేరింది.ఈ విషయం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని దుప్పిని సురక్షితంగా పట్టుకుని అడవిలో విడిచిపెట్టారు.సమాచారం అందుకున్న వెంటనే అటవీ శాఖ అధికారులు జి.బానేష్,బి.శ్రీకాంత్ (ఎఫ్‌బీఓలు) సంఘటనా స్థలానికి చేరుకుని గ్రామస్థుల సహకారంతో చుక్కల దుప్పిని ఎలాంటి గాయాలు కాకుండా పట్టుకున్నారు. అనంతరం దానిని సమీప అటవీ ప్రాంతానికి తరలించి క్షేమంగా విడిచిపెట్టారు.అటవీశాఖ అధికారులు అప్రమత్తంగా స్పందించి దుప్పిని సురక్షితంగా రక్షించడంతో స్థానికులు వారిని అభినందించారు.

## బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ తప్పనిసరి..

గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు దోహదం చేస్తుంది..

వైద్యాధికారి డాక్టర్ గుగులోత్ రవి

మరిపెడ పీహెచ్‌సీలో బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్..



**మరిపెడ,జూలై 22(సూర్యరేఖ)** గర్భాశయ ముఖద్వార క్యాన్సర్(సర్వైకల్ క్యాన్సర్) నివారణలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ కీలక పాత్ర పోషిస్తుందని పిహెచ్ సి.వైద్యాధికారి డాక్టర్ గుగులోత్ రవి అన్నారు.మరిపెడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం నిర్వహించిన ప్రత్యేక వ్యాక్సినేషన్ కార్యక్రమంలో 14--15 సంవత్సరాల వయస్సు గల 20మంది బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ గుగులోత్ రవి మాట్లాడుతూ...యుక్తవయస్సులోనే హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయించడం ద్వారా భవిష్యత్తులో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ బారిన పడే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చన్నారు. వ్యాక్సిన్‌పై ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా అర్హత ఉన్న బాలికలకు తప్పనిసరిగా టీకా వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ లక్ష్మికుమారి,ఏఎన్ఎం నాగమణి,ఆశా ఆరోగ్య కార్యకర్తలు శ్రీదేవి, సునీత,కవిత,వినోద,ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేకేఓసీ ప్రాజెక్టు భూసేకరణ పనులపై కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన



**మందమర్రి, జూలై22 (సూర్యరేఖ)** సింగరేణి కేకేఓసీ ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు విస్తరణలో భాగంగా పెద్దనపల్లి గ్రామ పరిధిలో ప్రతిపాదించిన నాన్ ఫారెస్ట్ ల్యాండ్ (ఎన్ఎఫ్ఎల్)భూసేకరణ ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ ఐఈఎస్ ఎస్.డి.మనోజ్‌తో కలిసి భూసేకరణకు సంబంధించిన వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు.ప్రతిపాదిత భూముల సరిహద్దులు,పటాలను పరిశీలించిన కలెక్టర్, భూసేకరణ ప్రక్రియను నిబంధనల మేరకు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు,భూ యజమానులు,స్థానిక ప్రజల ప్రయోజనాలకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రాజెక్టు పనుల్లో పారదర్శకత పాటిస్తూ సంబంధిత శాఖల మధ్య సమన్వయంతో ముందుకు సాగాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.జిల్లా కలెక్టర్ తో కలిసి ఈ పర్యటనలో మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ,కేకేఓసీ ప్రాజెక్టు అధికారి రాంబాబు, రెవెన్యూశాఖ అధికారులు,సింగరేణి యాజమాన్య ప్రతినిధులు,ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## హనుమాన్ బస్తిలో ఇందిరమ్మ మహిళా శక్తి కాటన్ చీరల పంపిణీ..

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యం..




**బెల్లంపల్లి,జూలై22(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని హనుమాన్ బస్తీ33వ వార్డులోని ఆదర్శ గ్రంథాలయం వద్ద ఇందిరమ్మ మహిళా శక్తి ఆధ్వర్యంలో మహిళలకు నాణ్యమైన కాటన్ చీరలను పంపిణీ చేశారు.ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బస్తీ మహిళలు పాల్గొన్నారు.మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని,అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాల ఫలాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా 33వ వార్డు కౌన్సిలర్ పోలు ఉమాదేవి--శ్రీనివాస్ మాట్లాడుతూ...మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు.ఇందిరమ్మ మహిళా శక్తి ద్వారా అందిస్తున్న నాణ్యమైన కాటన్ చీరలు మహిళలకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు .ప్రజలకు అందుబాటులో ఉండే ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులందరికీ చేరవేయడంలో స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు సమన్వయం తో పనిచేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండి రజిత--రాము,ఆర్పీ అరుణ,కాంగ్రెస్ నాయకుడు నంచర్ల రాము,మహిళా శక్తి సభ్యులు బండి రజితతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు,బస్తీ మహిళలు పాల్గొన్నారు.మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రెడ్డిపల్లిలో ఇంటింటా ఆరు మొక్కల పంపిణీ



**చెన్నూర్,జూలై 22(సూర్యరేఖ)** ధర్మారం గ్రామ పంచాయతీ పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో బుధవారం ఇంటింటా ఆరు మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామ ప్రజలకు అవసరమైన ఆరు మొక్కలను ఇంటింటికీ పంపిణీ చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టారు.ఈ కార్యక్రమంలో ధర్మారం గ్రామ సర్పంచ్ దాసరి మణిదీపక్, వార్డు సభ్యుడు దాసరి నాగేందర్ పాల్గొని పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా గ్రామ పరిశుభ్రత,ప్రజారోగ్య పరిరక్షణలో ప్రతి కుటుంబం భాగస్వామ్యం కావాలని సర్పంచ్ దాసరి మణిదీపక్ కోరారు.

## చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు

ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ దిష్టిబొమ్మ దహనం..



**ఉప్పల్,జూలై22 (సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాలతో ఉమ్మడి చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చిల్కానగర్ చౌరస్తాలో ప్రధాని నరేంద్రమోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈ సందర్భంగా రాజేష్ ముదిరాజ్ మాట్లాడుతూ.. .ప్రజలకు మంచి పాలన అందించాల్సిన కేంద్ర ప్రభుత్వం అన్నింట్లో విఫలమైందని,దేశవ్యాప్తంగా పరీక్షలను అప్రమత్తంగా నిర్వహించలేని అసమర్థ ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అని విమర్శించారు.విద్యార్థులకు అండగా ప్రజాస్వామ్యయుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విపక్ష నేత,కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ పై పోలీసుల తీరు అమానుషంగా ఉందని అన్నారు. నిరసనలను అణిచివేయాలని చూస్తే ఉద్యమం మరింత ఉధృతంగా మారుతుంది అన్న విషయం బీజేపీ పెద్దలు మర్చిపోవద్దని సూచించారు. విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ,నాయకులు అండగా నిలుస్తుందని అన్నారు.పాలనలో విఫలమైన ప్రధానమంత్రి నరేంద్రమోడీ,కేంద్ర విద్యాశాఖ మంత్రి భూపేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని రాజేష్ ముదిరాజ్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా డిసిసి జనరల్ సెక్రటరీ కొంపల్లి బాలరాజ్,డిసిసి మెంబర్ గండికోట గణేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ మంచాల రఘు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మోహినుద్దీన్,బిసి సెల్ అధ్యక్షుడు దండుగుల శంకర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్స్ అమర్,పల్నాటి దేవిడ్,రాధాకృష్ణ,సత్యం,బి ఎం.కిరణ్,కూరెల్లి యాదగిరి,జరిపోతుల చంద్రయ్య, కొంద్ర రాములు,పగడం రామ్ నరసయ్య, సుదర్శన్, లోకయ్య,కనకరాజు ,అంజత్,జహంగీర్, మనన్ పాషా,శివ,ఫణికుమార్ మరియు మహిళా నాయకురాలు అయినటువంటి షబానా,లావణ్య, పుష్ప,జ్యోతి,లక్ష్మి,జాకీర తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పాలన బ్రిటిష్ పాలన కంటే హీనం..

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో,జూలై22(సూర్యరేఖ)**మోడీ,అమిత్ షాల పాలనలో దేశ ప్రజలు అల్లకల్లోలం అవుతున్నారని బుధవారం జాను జాగో ముస్లిం డెవలప్మెంట్ కేంద్ర కమిటీ సభ్యుడు జమీర్ అహ్మద్ లిపారు.దేశ రాజధాని ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీ అది మోడీ పాలనకు అవమానకరంగా భావించాలని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.మోడీ పాలన అవినీతి అక్రమాల గురించి ప్రశ్నించిన వారిపై కేసులు వేసి ఈడి,ఏసీబీ,దాడులకు చేయించడం వారికి అలవాటుగా మారిందని, ఆఖరికి వారి అవినీతి తట్టుకోలేక ఉద్యోగాలు రాక వేలాది మంది విద్యార్థులు రోడ్డెక్కి ప్రశ్నించడమే ప్రభుత్వానికి తప్పుగా అనిపించింది వారిపై లాఠీచార్జి చేయించడం సిగ్గుచేటుతనం అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రిటిష్ పాలనలో సిస్తు వసూలు ఇప్పుడు మోడీ పాలనలో జిఎస్టి దేనికి తేడా లేదనిమోడీ పాలన , బ్రిటిష్ పాలన కంటే హీనంగా ఉందని ఆయన సూచించారు.

## డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి కలెక్టర్ కుమార్ దీపక్..



**బెల్లంపల్లి,జూలై22(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ బెల్లంపల్లి తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం నిర్వహణను పరిశీలించారు.ప్రజల నుంచి సేకరించిన ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. భూభారతి,సాదా బైనామా,రెవెన్యూ సదస్సుల్లో అందిన దరఖాస్తుల పరిష్కార తీరును సమీక్షించారు. డిజిటలైజేషన్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో మండలాధికారులు,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రెడ్డిపల్లిలో ఇంటింటా ఆరు మొక్కల పంపిణీ.



**చెన్నూర్,జూలై 22(సూర్యరేఖ)**ధర్మారం గ్రామ పంచాయతీ పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో బుధవారం ఇంటింటా ఆరు మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామ ప్రజలకు అవసరమైన ఆరు మొక్కలను ఇంటింటికీ పంపిణీ చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టారు.ఈ కార్యక్రమంలో ధర్మారం గ్రామ సర్పంచ్ దాసరి మణిదీపక్,వార్డు సభ్యుడు దాసరి నాగేందర్ పాల్గొని పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు .గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా గ్రామ పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణలో ప్రతి కుటుంబం భాగస్వామ్యం కావాలని సర్పంచ్ దాసరి మణిదీపక్ కోరారు.

## ఎస్.ఐ.ఆర్ ఎన్యూమరేషన్ ఫారమ్ పంపిణీ..ఓటర్ల అవగాహన కార్యక్రమం..



**సికింద్రాబాద్,జులై 22(సూర్యరేఖ)** వారాసిగూడ షాహ్‌బాజ్ గూడ ప్రాంతంలోని బూత్ నెం.57లో ఎస్.ఐ.ఆర్ ఎన్యూమరేషన్ ఫారమ్‌లను ఇంటింటికీ పంపిణీ చేశారు.సయ్యద్ సద్దాం ఆధ్వర్యంలో సంబంధిత బి.ఎల్.ఓ విజయ్ కుమార్ జి.చంద్రశేఖర్,మరిపల్లి రవి,లతో కలిసి పాల్గొన్నారుఈ సందర్భంగా ఓటర్లకు ఎస్.ఐ.ఆర్ ఫారమ్‌లను ప్రజలకు ఎలా సరిగ్గా పూరించాలి,ఎలా సమర్పించాలి అనే విషయాలపై అవగాహన కల్పించాను.అలాగే ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ యొక్క ప్రాముఖ్యతను వివరించి,ప్రతి ఓటరు తమ వివరాలను ఖచ్చితంగా,సరైన సమాచారంతో ఫారమ్‌లో నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జి.ఎస్.ఆర్ టీమ్ సభ్యులు,బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# మహిళా సంఘాల ఆర్థిక సాధికారతకు బ్యాంకులు కీలకం..

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి.చంద్రయ్య



**మంచిర్యాల,జూలై 22(సూర్యరేఖ)** మహిళా సంఘాల ఆర్థిక సాధికారతలో బ్యాంకులు కీలకపాత్ర పోషిస్తాయని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు.బుధవారం మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక సాధికారతను మరింత బలోపేతం చేయడం,బ్యాంక్ లింకేజీ ప్రక్రియను వేగవంతం చేయడం,మహిళా సంఘాలకు సకాలంలో రుణాలు అందేలా బ్యాంకులు--సెర్ప్ మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా జిల్లా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెర్ప్ డే-ఎన్.ఆర్.ఎల్.ఎం.స్వయం సహాయక సంఘాల బ్యాంక్ లింకేజ్ అంశంపై ఒకరోజు అవగాహన శిక్షణా కార్యక్రమానికి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర మాట్లాడుతూ...మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థికాభివృద్ధిలో బ్యాంకుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల విజయవంతమైన అమలుకు బ్యాంకులు, సెర్ప్ అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని సూచించారు.బ్యాంక్ లింకేజ్, రుణాల మంజూరు, క్రెడిట్ లిమిట్ల పునరుద్ధరణ,పెండింగ్ రుణ దరఖాస్తుల సత్వర పరిష్కారం,వార్షిక రుణ లక్ష్యాల సాధన,మహిళా సంఘాలకు నాణ్యమైన ఆర్థిక సేవలను మరింత సమర్థవంతంగా అందించే విధానాలపై సమగ్రంగా శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. బ్యాంకులు--సెర్ప్ మధ్య మరింత సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వం నిర్దేశించిన మహిళా స్వయం సహాయక సంఘాల బ్యాంక్ లింకేజ్ లక్ష్యాలను విజయవంతంగా సాధించాలని, ప్రతి మహిళా సంఘానికి అవసరమైన బ్యాంకింగ్ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రతి బ్యాంకు తన వంతు సహకారం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి అంజయ్య, మంచిర్యాల,పెద్దపల్లి, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాల వివిధ ప్రభుత్వ,ప్రైవేట్ బ్యాంకుల రీజినల్ మేనేజర్లు,లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్లు, బ్రాంచ్ మేనేజర్లు,ఫీల్డ్ ఆఫీసర్లు,బ్యాంక్ లింకేజ్ విభాగ అధికారులు,మెప్మా జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ,ప్రియాంకగాంధీ నిర్బంధాన్ని ఖండిస్తూ 'చలో రాజ్‌భవన్'లో పాల్గొన్న తుమ్మల సందీప్ భూషణ్





**హైదరాబాద్,జూలై22(సూర్యరేఖ)** అఖిల భారత ప్రొఫెషనల్ కాంగ్రెస్ (ఏఐపీసీ)పాలసీ రీసెర్చ్ తెలంగాణ రాష్ట్ర విభాగం అధ్యక్షుడు తుమ్మల సందీప్ భూషణ్,కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన 'చలో రాజ్‌భవన్' నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీల నిర్బంధాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా తుమ్మల సందీప్ భూషణ్ మాట్లాడుతూ...ఢిల్లీలో విద్యార్థులు,చదువుకున్న నిరుద్యోగ యువతపై పోలీసులు అమానుషంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రశ్నాపత్రాల లీకేజీలు,నియామక ప్రక్రియల్లో అవినీతి,యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే ఈ పరిస్థితులకు కారణమని ఆరోపించారు.ఈ ఘటనలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి, కేంద్ర హోంమంత్రి,ప్రధానమంత్రి తక్షణమే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పేపర్ లీక్‌లను అరికట్టడంలో,పారదర్శకమైన నియామక ప్రక్రియను అమలు చేయడంలో బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

# మరిపెడ కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక..







### 4సీట్లు కాంగ్రెస్ హస్తగతం..

### బీసీ వర్గం నుంచి ఇద్దరు,మైనార్టీ నుంచి ఇద్దరికి అవకాశం..

**మరిపెడ,జూలై22(సూర్యరేఖ)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ పురపాలిక కో- ఆప్షన్ సభ్యుల ఎన్నిక మరిపెడ పట్టణంలోని ఎస్సి కమ్యూనిటీ హాల్ లో బుధవారం మునిసిపల్ కమిషనర్ కే.నరేష్ రెడ్డి,చైర్ పర్సన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ హాజరై ఎక్స్ ఆఫిషియో మెంబర్ గా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. మున్సిపాలిటీలో 4 కో-ఆప్షన్ స్థానాలు ఉండగా,మైనార్టీ వర్గం నుంచి షేక్ సలీమా తాజోద్దీన్,షేక్ అజీజ్ లను ఎన్నుకొనగా,బీసీ నుంచి గుండగాని వెంకన్న,దేవరశెట్టి శ్రీలత లక్ష్మీనారాయణల ను కౌన్సిల్ సభ్యులు రాజ్యాంగబ ద్ధంగా ఎన్నుకున్నారు.మరిపెడలో కో- ఆప్షన్ నామినేషన్లు మొత్తం 16రాగా,3 నామినేషన్లు తిర స్కరణకు గురైయ్యాయి.అర్హత పొందిన 13నామి నేషన్ల నుంచి నలుగురు సభ్యులను ఎన్నుకున్నారు.



జనరల్ రెండు స్థానాల నుంచి ఇద్దరు బీసీ సామాజిక వర్గానికి చెందిన వారిని ఒకరు పురుష, మరొకరు మహిళను, అల్పసంఖ్యాక వర్గం(మైనార్టీ) నుంచి ఒక పురుష,మరొకరు మహిళను కో ఆప్షన్లుగా చేయి ఎత్తే పద్దతిన ఎన్నుకున్నారు. అనంతరం నూతన సభ్యులుగా ఎన్నికైన వారికి ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ ,ప్రజాప్రతిని ధులు,కాంగ్రెస్ శ్రేణులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడొద్దు..
# కేంద్ర మంత్రులు రాజీనామా చేయాలి.





**చేగుంట గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ భారీ నిరసన..**

**ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు**

**చేగుంట,జూలై 22(సూర్యరేఖ)** టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి,ల ఆదేశాల మేరకు చేగుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఇటీవల జరిగిన నీట్ ప్రశ్నపత్రం లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద దేశవ్యాప్త విద్యార్థులు చేపట్టిన నిరసన కార్యక్రమానికి లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ మద్దతు తెలిపారు.ఈ క్రమంలో రాహుల్ గాంధీని పోలీసులు అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ,చేగుంట గాంధీ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.అనంతరం ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు.మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ మాట్లాడుతూ... దేశంలో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చెలగాటమాడటం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటని మండిపడ్డారు.నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలన్నారు. అలాగే శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులతో లాఠీఛార్జ్ చేయించినందుకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కూడా తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాసాయిపేట శ్రీనివాస్,చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతిసతీష్,ఉపసర్పంచ్ రఫీ, ఏఎంసీ డైరెక్టర్లు మొజామిల్,స్టాలిన్ నర్సింలు,వివిధ గ్రామాల సర్పంచ్‌లు కర్రే శంకరయ్య,ఉపసర్పంచ్‌లు చౌదరి శ్రీనివాస్,బొల్ల ప్రశాంత్,మండల కాంగ్రెస్ జనరల్ సెక్రటరీలు కొండి శ్రీనివాస్,కాశబోయిన మహేష్,సీనియర్ నాయకులు కౌంశెట్టి సతీష్,నవీన్ గౌడ్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్,ఉపాధ్యక్షులు మద్దూరి రాజు,గ్రామ కాంగ్రెస్ నాయకులు రాకేష్,బాబులతో పాటు పార్టీ కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పోస్టల్ పథకాలతో ఆర్థిక భద్రత సాధించండి..





**జిల్లా తపాలా అధికారి జి. సంపత్ రెడ్డి**

**మేడ్చల్,జూలై 22(సూర్యరేఖ)** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పోస్టల్ పొదుపు, బీమా పథకాలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకుని ఆర్థిక భద్రతను పెంపొందించుకోవాలని జిల్లా తపాలా అధికారి జి.సంపత్ రెడ్డి సూచించారు. బుధవారం పూడూరు--కిష్టాపూర్ డివిజన్ పరిధిలోని పూడూరు వార్డు కార్యాలయంలో పూడూరు పోస్టాఫీస్ ఆధ్వర్యంలో డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పోస్టాఫీస్ ద్వారా ప్రజలకు అందుబాటులో ఉన్న వివిధ పొదుపు,బీమా,పెన్షన్ పథకాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. సుకన్య సమృద్ధి యోజన,రికరింగ్ డిపాజిట్,పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్,మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్,కిసాన్ వికాస్ పత్ర,నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్, టైమ్ డిపాజిట్స్, సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్, తపాలా జీవిత బీమా,అటల్ పెన్షన్ యోజన, ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన ,ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజనతో పాటు ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ అందిస్తున్న సేవల వివరాలను గ్రామస్తులకు వివరించారు.పోస్టాఫీస్ పథకాల ద్వారా సురక్షితమైన పొదుపుతో పాటు ఆకర్షణీయమైన వడ్డీ,బీమా రక్షణ,పెన్షన్ వంటి ప్రయోజనాలు పొందవచ్చని ఆయన తెలిపారు.ప్రతి కుటుంబం తమ అవసరాలకు అనుగుణంగా సరైన పోస్టల్ పథకాలను ఎంపిక చేసుకుని దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ సబ్ పోస్టుమాస్టర్ డి. సౌజన్య,పూడూరు బ్రాంచ్ పోస్టుమాస్టర్ వై.దిలీప్, వార్డు అధికారి రాజబాబు,మాజీ సర్పంచ్ బాబు యాదవ్,మాజీ వార్డు సభ్యులు శేఖర్ రెడ్డి,కోలా వెంకటేష్,యాటవెల్లి హన్మంత్ రెడ్డి,శేషికుమార్, గ్రామస్తులు శంకర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి పేదలకు వరం..

**పేద ప్రజల ఆరోగ్య భద్రతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట..:**

**ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలి..**

**కాంగ్రెస్ మరిపెడ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీర్ రెడ్డి**




**మరిపెడ,జూలై 22(సూర్యరేఖ)** పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపద్బాంధవంగా నిలుస్తోందని కాంగ్రెస్ మరిపెడ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీర్ రెడ్డి అన్నారు.ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్ సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం మరిపెడ మండల కేంద్రంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ... అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద,మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందన్నారు.కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్య చికిత్స పొందాల్సిన పరిస్థితుల్లో సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు ప్రాణాధారంగా మారిందని పేర్కొన్నారు.పేద ప్రజల ఆరోగ్య భద్రతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూత అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్‌కు లబ్ధిదారుల తరఫున ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోత్ రవి నాయక్,నీలికుర్తి సర్పంచ్ తొట్టి గౌతం,నాయకులు గండి వీరభద్రం,రామసహాయం రఘునందన్ రెడ్డి,జరుపుల విజయ్,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ బ్యాటరీ పేలి విద్యార్థి మృతి..



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో,జులై 22(సూర్యరేఖ)** సెల్ ఫోన్ బ్యాటరీ పేలి విద్యార్థి తీవ్ర గాయాలపాలై మృతి చెందిన ఘటన బుధవారం ఆసిఫాబాద్ జిల్లా,చింత మానపల్లి మండలంలోని గూడెం గ్రామంలో చోటుచేసుకుంది.స్థానికుల వివరాల ప్రకారం గూడెంకు చెందిన నీకాడి లోకేష్ ఇంట్లో సెల్ఫోన్ చూస్తుండగా అది ఒక్కసారిగా పేలిపోయింది.ఈ ప్రమాదంలో విద్యార్థి మూతి భాగం తీవ్రంగా దెబ్బతింది.చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తీసుకువెళ్లేలోపే అతడు మృతి చెందినట్లు తెలుస్తుంది.ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియవలసి ఉంది.

## తాండూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డీసీపీ భాస్కర్



**బెల్లంపల్లి,జులై22(సూర్యరేఖ)** మంచిర్యాల జోన్ పరిధిలోని తాండూర్ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా డీసీపీ ఎగ్గడి భాస్కర్ బుధవా రం తనిఖీ చేశారు.స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసులు, సీసీటీఎన్ఎస్ నమోదు, దర్యాప్తు పురోగతిని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకోవడం,సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం,గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు.రాత్రి పెట్రోలింగ్‌ను సమర్థవంతంగా నిర్వహించి శాంతిభద్రతలు కాపాడాలని సూచించారు.ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్,సీటు బెల్ట్ వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ కిరణ్ కుమార్,సీఐ దేవయ్య, ఎస్ఐ ప్రసాద్,స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన ఓపెన్‌కాస్ట్ ఏర్పాటుపై అధికారులతో కలెక్టర్ సమీక్ష..



**బెల్లంపల్లి,జులై22(సూర్యరేఖ)** కాసిపేట మండల పరిధిలో సింగరేణి ఆధ్వర్యంలో ప్రతిపాదిత నూతన ఓపెన్‌కాస్ట్ గని ఏర్పాటుకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు.బుధవారం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ,సబ్ కలెక్టర్ మనోజ్,సింగరేణి అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఓపెన్‌కాస్ట్‌కు సంబంధించిన స్థల పరిశీలన అనంతరం భూసేకరణ,అనుమతులు, మౌలిక సదుపాయాల కల్పన ,ప్రారంభ పనుల పురోగతిపై సమగ్రంగా చర్చించారు.సంబంధిత శాఖల మధ్య సమన్వయంతో అన్ని ప్రక్రియలను నిర్ణీత గడువులో పూర్తి చేసి గని ప్రారంభానికి అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని నిబంధనలు పాటిస్తూ పనులు చేపట్టాలని, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్.

**బచ్చు ధనమ్మ చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి..**



**మరిపెడ,జూలై 22(సూర్యరేఖ)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రానికి చెందిన బచ్చు ధనమ్మ ఇటీవల మృతి చెందడంతో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ బుధవారం వారి నివాసానికి వెళ్లి మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి,వారికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.భగవంతుడు ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తూ,కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఎమ్మెల్యే వెంట ఉల్లి శ్రీనివాసరావు,కృష్ణమూర్తి,బూరుగు దిలీప్ కుమార్,కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు, నాయకులు తదితరులు ఉన్నారు.

# ఓలా,ఉబెర్,ర్యాపిడో ఆటో డ్రైవర్లకు గిట్టుబాటు ధరలు కల్పించాలి..

**మేడ్చల్‌లో యాప్ ఆధారిత ఆటో డ్రైవర్ల ఆందోళన.. ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి**



**మేడ్చల్,జూలై22(సూర్యరేఖ)** ఓలా,ఉబెర్,ర్యాపిడో వంటి యాప్ ఆధారిత సేవల్లో పనిచేస్తున్న ఆటో డ్రైవర్లకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేస్తూ మేడ్చల్ పట్టణం నుంచి కిష్టాపూర్ వెళ్లే ఆర్ అండ్ బీ రోడ్డుపై బుధవారం పలువురు ఆటో డ్రైవర్లు ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ...యాప్ కంపెనీలు ప్రస్తుతం కిలోమీటర్‌కు చెల్లిస్తున్న చార్జీలు నిర్వహణ ఖర్చులకు కూడా సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఎల్పీజీ గ్యాస్ ధరలు,వాహనాల నిర్వహణ వ్యయాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుత చార్జీలతో కుటుంబ పోషణ కూడా కష్టసాధ్యంగా మారిందని తెలిపారు.పెరిగిన ఇంధన వ్యయాన్ని దృష్టిలో ఉంచుకొని కిలోమీటర్‌కు కనీసం రూ.15 నుంచి రూ.20 వరకు చెల్లించేలా యాప్ సంస్థలు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.అలాగే రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం అమలులోకి రావడంతో ఆటోల్లో ప్రయాణించే వారి సంఖ్య గణనీయంగా తగ్గి తమ ఉపాధిపై తీవ్ర ప్రభావం పడిందని పేర్కొన్నారు.ఆటోనే జీవనాధారంగా నమ్ముకొని కుటుంబాలను పోషిస్తున్న తమకు కనీస గిట్టుబాటు ధరలు లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని,ఈ సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని యాప్ ఆధారిత ఆటో డ్రైవర్లకు కనీస చార్జీలు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ ఆందోళనలో ఆటో డ్రైవర్లు సాయిరాం,కరణ్ ,అలీ,సంజీవ్, ఫయాజ్, సోహెల్,మొహిన్,ఇజాద్,హర్షాద్,సతీష్,పెంటయ్య, మహేష్,అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయండి..

**మంజూరైన పనులను పర్యవేక్షించాలి.. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి..**
**ప్రతి వారం వార్డు క్యాంపులు నిర్వహించాలి.. మరిపెడ అభివృద్ధికి రూ.50కోట్ల పనులు..**
**ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్**





**మరిపెడ,జూలై22(సూర్యరేఖ)**కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే మరిపెడ పట్టణ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని,పట్టణ అభివృద్ధికి పాలకవర్గం,అధికారులు సమిష్టిగా కృషి చేయాలని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు.బుధవారం ఆయన మరిపెడ మునిసిపల్ కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్లో మునిసిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి,కమిషనర్ కే.నరేష్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కౌన్సిల్ సమావేశం,కో–ఆప్షన్ సభ్యుల ఎన్నిక కార్యక్రమానికికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.మున్సిపాలిటీ గత పాలకవర్గం చివరి ఏడాదిన్న జీతాలు,బిల్లులు పెండింగ్ పెట్టానా,తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో పెండింగ్ లేకుండా చెల్లించామన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధితో పాటుగా ఆదాయం కూడా ప్రధానమే అని,ఆదాయం సమకూర్చేందుకు పాలక వర్గం అధికారులతో కలిసి ప్రణాళికలు వేయాలన్నారు.ప్రస్తుతం పట్టణంలో టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.15కోట్ల పనులు టెండర్ పూర్తి అయ్యాయని త్వరలోనే అన్ని వార్డుల్లో పనులు ప్రారంభమవుతాయన్నారు.పట్టణ అభివృద్ధి కోసం నిదులు మంజూరు చేసినా గత కమిషనర్ తప్పిదం కారణంగా సమయానికి టెండర్ ప్రక్రియ పూర్తి కాలేదని గుర్తు చేశారు.వార్డు కౌన్సిలర్లు,కో ఆప్షన్లు కలిసి ఆయా వార్డుల సమస్యల పరిష్కారాని కృషి చేయాలని,రానున్న రెండేళ్లలో పనులు పూర్తి స్థాయిలో జరిగేలా చూడాలన్నారు.రెండు మునిసిపాలిటీలకు కలిపి ఇప్పటి వరకు రూ.100కోట్లు మంజూరు చేసి పనులు కొనసాగుతున్నాయన్నారు. ప్రధానంగా వీధి దీపాలు,రోడ్లు,డ్రైన్లు,తాగు నీరు సమస్యలు లేకుండా చూడాలన్నారు.ఎల్ నినో ప్రభావం రానున్న రోజుల్లో తీవ్రంగా ఉండనున్న నేపథ్యంలో అమృత్ భారత్ పనులు త్వరితగతిన పూర్తి చేసి ఇంటింటికి నల్లా నీటిని వేసవి వరకు అందిచే ప్రయత్నం చేయాలన్నారు.అనంతరం నూతనంగా మున్సిపాలిటీ కో ఆప్షన్లుగా ఎన్నికైన షేక్ సలీమా తాజోద్దీన్,గుండగాని వెంకన్న,అజీజ్,దేవరశెట్టి శ్రీలత లక్ష్మినారాయణలకు అభినందనలు తెలిపారు.ఈ సమావేశంలో మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ కాలం సునీత రవీందర్ రెడ్డి,కౌన్సిలర్లు ఇస్లావత్ తిరుపతి,బానోత్ భద్రమ్మ శ్రీను,పానుగుత్ రాములు,మెరుగు రాము,బోడ భాస్కర్,కాంతమ్మ కరణ్ సింగ్,గుగులోత్ నీలా లచ్చిరామ్,బాదావత్ బేబీ రవి,పార్వతీ యుగంధర్, గంట్ల గౌతమ్ రెడ్డి,గంట్ల సుజాత మహిపాల్ రెడ్డి,జాటోత్ సురేష్,లూనావత్ జియో రమేష్,సిబ్బంది ఏకలవ్య,గంట్ల అశోక్ రెడ్డి,వెంకట్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## బీరప్పగడ్డ డివిజన్‌లో సర్ ప్రచార రథాన్ని ప్రారంభించిన పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ ఖాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై విస్తృత ప్రచారం..**







**ఉప్పల్,జూలై22(సూర్యరేఖ)**ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్--సర్ )కార్యక్రమంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేందుకు బీరప్పగడ్డ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్)ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సర్ ప్రచార రథాన్ని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు అత్యంత విలువైనదని,ప్రతి అర్హుడైన ఓటరు తన పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదై ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు.పేరు నమోదు,పేరు సవరణ, చిరునామా మార్పు,కుటుంబ సభ్యుల వివరాల నమోదు,ఇతర అవసరమైన మార్పులు వంటి అన్ని ప్రక్రియలను ఆగస్టు3వ తేదీలోగా పూర్తి చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి అర్హుడైన పౌరుడి ఓటు హక్కును పరిరక్షించేందుకు కట్టుబడి ఉందని,ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రజలకు పూర్తి సహకారం అందించాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సూచించారు.ఇర్షాద్ ఖాన్(ఉప్పల్ ఖాన్)ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక సర్ ప్రచార రథం బీరప్పగడ్డ డివిజన్‌తో పాటు ఉప్పల్ నియోజకవర్గంలోని వివిధ కాలనీలు,బస్తీలు,నివాస ప్రాంతాలలో పర్యటిస్తూ ప్రజలకు సర్ ప్రక్రియపై అవగాహన కల్పించనుంది. ప్రతి ఇంటికి చేరుకుని ఓటరు నమోదు,సవరణలు, అవసరమైన పత్రాలు,బిఎల్ ఓలను ఎలా సంప్రదించాలి,ఫారాలను ఎలా నింపాలి వంటి అంశాలపై ప్రజలకు ప్రత్యక్షంగా వివరించనుంది.ఈ ప్రచార కార్యక్రమం ద్వారా ఎలాంటి అపోహలకు తావు లేకుండా,ప్రతి అర్హుడైన ఓటరు తన ఓటు హక్కును కాపాడుకునేలా చైతన్యం కల్పించడం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి ప్రతి ఓటరికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోటీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సందీప్ భూషణ్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు డా.అద్ల ఆంజయ్య ,మొహ్సిన్, రాజశేఖర్,వహీద్,నాగూర్ బాషా తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ అరెస్ట్ అప్రజాస్వామికం:

**డీసీసీ ఉపాధ్యక్షులు గంపప్రసాద్.**




**కామారెడ్డి,జూలై22(సూర్యరేఖ)**?ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ,ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,ప్రియాంక గాంధీల అరెస్టును కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ(డీసీసీ) ఉపాధ్యక్షులు గంప ప్రసాద్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ అరెస్టులు నూటికి నూరు శాతం అప్రజాస్వామికమని,కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి అద్దం పడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.?ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం: విద్యార్థులు,యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న నీట్ పేపర్ లీకేజీపై కేంద్రాన్ని నిలదీసినందుకే అగ్రనేతలను అక్రమంగా అరెస్ట్ చేశారని మండిపడ్డారు.

**కేంద్ర వైఫల్యం..**

పేపర్ లీకేజీ ఘటనపై దేశ ప్రజలకు,లక్షలాది మంది విద్యార్థులకు సమాధానం చెప్పలేకే ప్రభుత్వం ఇలాంటి అణచివేత చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు.

**పరిష్కారం చూపాలి:**

కేంద్ర ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను అణచివేయడం మానుకొని,నీట్ లీకేజీ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటూ విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.?"శాంతియుతంగా నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేయడం ద్వారా కేంద్రం తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోలేదు.విద్యార్థుల భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుంది."

## మానసిక వికలాంగుడు సంరక్షించి మానవత్వం చాటుకున్న కూల్సుంపురా పోలీస్ లు..






**నాంపల్లి,హైదరాబాద్,జూలై 22(సూర్యరేఖ)**
పురానాపూల్ 100 ఫీట్ల రోడ్డు వద్ద క్రమం తప్పకుండా విధి నిర్వహణలో భాగంగా పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా సుమారు 35సంవత్సరాల వయస్సు కలిగిన ఒక మానసిక వికలాంగుడు దిక్కుతోచని స్థితిలో తిరుగుతుండటాన్ని కులసుంపురా పోలీస్ పెట్రోలింగ్ బృందం గమనించి,స్పందించిన పి.సి.కిరణ్ కుమార్,హెచ్.సి. బషీర్ అతడి వద్దకు వెళ్లి మాట్లాడి అతడి చిరునామా,కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకోవడానికి వెళ్లగా అతడికి సంబంధించిన ఎటువంటి సమాచారం లభించలేదు.సదరు వ్యక్తి తీవ్ర ఆకలితో ఉన్నాడని గ్రహించిన పోలీసులు వెంటనే అతనికి భోజనం ఏర్పాటు చేసి, సమాచారాన్ని కులుసుంపురా పోలీస్ ఇన్స్పెక్టర్ ఏ.రాములు తమ ఉన్నతాధికారులకు తెలియజేశారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, ఆ వ్యక్తికి సరైన సంరక్షణ,చికిత్స,పునరావాసం కల్పించే నిమిత్తం అబ్దుల్లాపూర్ మెట్ పరిధిలోని 'ఆలేటి ఆటోమ్ వరల్డ్ అనాథ ఆశ్రమం'కు సురక్షితంగా తరలించి చేర్పించారు. సమయస్ఫూర్తితో స్పందించి మానవత్వాన్ని చాటుకున్న పి.సి.కిరణ్ కుమార్,హెచ్.సి.బషీర్ల సేవలను కులుసుంపురా పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ప్రత్యేకంగా అభినందించారు.ఫ్రెండ్లీ పోలీసింగ్ శైలికి మరియు ప్రజా సంక్షేమానికి కులసుంపురా పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారని ఇన్స్పెక్టర్ ఏ.రాములు పేర్కొన్నారు.

# హామీలను అమలు పరచడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం..

**సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి**




**మరిపెడ,జూలై22(సూర్యరేఖ)** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి విమర్శించారు. బుధవారం మరిపెడ మున్సిపల్ కేంద్రంలో జరిగిన సిపిఐ పట్టణ సమావేశంలో సుధాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ...కేంద్రంలో మూడోసారి అధికారం చేపట్టి రెండున్నర సంవత్సరాలు కావస్తున్నా ఏటా కోటి ఉద్యోగాలు,వంద రోజులలో నిత్యవసర వస్తువుల ధరలు తగ్గింపు,నల్లధనం వెలికితీత,పేదరిక తగ్గింపు,లాంటి మాటలు కోటలు దాటాయి తప్ప ఆచరణలో ప్రజలకు మొండి చేయి చూపిన మోదీ ప్రభుత్వం,లక్షలాది పిల్లల భవితవ్యం నిర్దేశించే నీట్ లాంటి పరీక్ష పేపర్లు లీక్ కావడంతో విద్యార్థులు ఆందోళన చేస్తున్న క్రమంలో వారిపై లాఠీ చార్జ్ చేయడం అమానుషమైన చర్య అని అన్నారు.ఇప్పటికైనా కేంద్ర విద్యా శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.పేదలకు ఇళ్ల స్థలాలు,ఇల్లు,చేయూత పెన్షన్లు యువతకు ఉద్యోగాల కల్పన,రైతాంగానికి సాగునీరు అందించడంలో విఫలం కావడమే కాకుండా,వైద్య,విద్యారంగంపై స్పష్టమైన విధానాలు లేకపోవడం రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలకు నిదర్శమని,ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలకు ఇచ్చిన స్పష్టమైన హామీలను అమలు పరచాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ వైఫల్యాలను ఎండ కట్టడానికి ఆగస్టు 6నుంచి14 వరకు మండల కేంద్రాలలో పాదయాత్రలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ,అబ్దుల్ రషీద్,వాంకుడోత్ అమృనాయక్,వనపర్తి నందు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగులను వేధిస్తున్న జిఎం కార్యాలయ అధికారిపై ఆరోపణలు





**మందమర్రి,జూలై 22(సూర్యరేఖ)**సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగుల పట్ల ఓ అధికారి అనుచితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సమయంలో సదరు అధికారి తరచూ గది తలుపు వద్ద నుంచి తొంగి చూడటం వలన, అసౌకర్యానికి గురిచేస్తున్నారన్నారు.సింగరేణి ఏరియాలోని జిఎం కార్యాలయంలోని ఒక డిపార్ట్ మెంట్ లో రోజు వారి పనికి సంబంధించి వారి యొక్క రోజువారీ విధుల్లో భాగంగా వారి కార్యకలాపాలు, మ్యాన్ పవర్ ను,వారు చేయడానికి పట్టే సమయం అధ్యయనం చేయాలని వచ్చిన యాజమాన్య ఆదేశాలమేరకు సంబంధిత డిపార్ట్ మెంట్ కు ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. సింగరేణిలో ఏ ఏరియాలో లేని ఉత్తర్వులు కేవలం మందమర్రి ఏరియాలో జారీ చెయ్యడం పట్ల ఆందోళనకు గురవుతున్నారు.దీని వలన సిబ్బంది కార్యాలయ పనులకు సంబంధించి అవసరమైతే సంబంధిత అధికారుల ద్వారా వివరాలు తెలుసుకోవాల్సింది పోయి,నేరుగా తమ వద్దకు వచ్చి పనులు ఎంతవరకు పూర్తయ్యాయంటూ మాటిమాటికీ అడుగుతున్నారని,ఈ విధమైన ప్రవర్తన వల్ల ప్రశాంతంగా విధులు నిర్వహించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మధ్య ఒక డిపార్ట్ మెంట్ లో ఎక్కువ మంది ఉన్నారనే నెపంతో కొందరు సిబ్బందిని ట్రాన్స్ఫర్ చేశారని,ఈ రెండు రోజుల్లో మరో డిపార్ట్ మెంట్ లో మరో నలుగురిని ట్రాన్స్ఫర్ చేసినట్లు తెలిసింది.మేము చెప్పినట్లు వినకపోతే భవిష్యత్తులో మరి కొందరిని కూడా ట్రాన్స్ఫర్ చేస్తామని బెదిరిస్తున్నట్లు వార్తలు వినబడుతున్నాయి.ఇక్కడ సిబ్బంది ఎక్కువగా ఉన్నారని ఇతర ఏరియాలకు ట్రాన్స్ఫర్ చేయడం బాగున్నప్పటికీ,గతంలో అదే గనుల నుండి సిబ్బందిని ఇదే కార్యాలయానికి ట్రాన్స్ఫర్ చేయడంలో ఉన్న అంతర్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.ఈ విధమైన ట్రాన్స్ఫర్ ల వల్ల అధికారి మాట్లాడే మాటలకు బలం చేకూరుతుందేమోనని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు.ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు స్పందించి,గతంలో మాదిరిగా ప్రశాంత వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నట్లు తెలిసింది. ఇలాంటి విషయాలపై యాజమాన్యం ఏర్పాటు చేసిన మహిళల కమిటీ, క్లారికల్ అసోసియేషన్ ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.

# విద్యార్థులపై లాఠీఛార్జ్ అమానుషం..

**ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాలరాయొద్దు..**

**ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్**



**మరిపెడ,జూలై22(సూర్యరేఖ)** ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీఛార్జ్‌ను ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ తీవ్రంగా ఖండించారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి పౌరుడికి,ముఖ్యంగా విద్యార్థులకు శాంతియుతంగా నిరసన తెలిపే రాజ్యాంగబద్ధమైన హక్కు ఉందని,ఆ హక్కును బలప్రయోగంతో అణచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు.ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీఛార్జ్‌కు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్,పీసీసీ పరిశీలకులు హఫీజ్ ఖాన్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీర్ రెడ్డి,మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డిలు ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి కళ్లకు నల్ల బ్యాడ్జీలు ధరించి జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ మాట్లాడుతూ...తమ హక్కుల కోసం శాంతియుతంగా పోరాడుతున్న విద్యార్థులపై లాఠీఛార్జ్ చేయడం అమానుషమని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కాలం సునీత రవీందర్ రెడ్డి,రాంపురం సర్పంచ్ పెండ్లి శ్రీనివాస రెడ్డి,కౌన్సిలర్లు మెరుగు రాము,జాటోతు సురేష్,కాంతమ్మ కరణ్ సింగ్,నీలా లచ్చిరామ్, తిరుపతి,కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు తాజోద్దీన్, నాయకులు ఆఫ్జల్,గుండగాని వెంకన్న,కొంపెల్లి సురేందర్ రెడ్డి,అలువాల ఉపేందర్ ప్రజాపతి,గంధసిరి భిక్షపతి,మహ్మద్ అప్సర్,అజీజ్,దేవరశెట్టి లక్ష్మీనారాయణ, సూరబోయిన ఉప్పలయ్య,బానోత్ చీనా,రవికాంత్, జరుపుల విజయ్,బానోత్ నరేష్ నాయక్,గుండగాని వేణు,బోడ రవి,గండి రమేష్,గండి వీరభద్రం, ప్రమోద్,విజయ్,యాకుబ్ జానీ,సర్వర్,తాడూరి రమేష్,గుంటి రవి,సలీం,అక్బర్,ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి:

**మల్లెల జయ**




**శేరిలింగంపల్లి,జులై22(సూర్యరేఖ)**శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు యువ నాయకులు కట్ల శేఖర్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ అగ్రనేతల అక్రమ అరెస్టుకు నిరసనగా,కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఖండిస్తూ చేపట్టిన 'ధర్నా'ర్యాలీ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్,తో కలిసి శేరిలింగంపల్లి ఉపాధ్యక్షురాలైన మల్లెల జయ కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టారు.ఈ క్రమంలో నాయకులను అరెస్టు చేసి చందానగర్ పోలీస్ స్టేషన్ కు తరలించిన సందర్భంగా పోలీస్ స్టేషన్ లో మౌన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మల్లెల జయ మాట్లాడుతూ...ప్రజల నుంచి వస్తున్న మద్దతు చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులపై అక్రమ అరెస్టులు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## వైభవంగా వారాహిదేవి నవరాత్రి ఉత్సవాలు..



**మందమర్రి,జూలై22(సూర్యరేఖ)**పట్టణంలోని వెంకటేశ్వరస్వామి ఆలయం సమీపంలో ఉన్న దుర్గామాత ఆలయంలో వారాహి దేవి నవరాత్రి ఉత్సవాలు బుధవారం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా వారాహి దేవికి ప్రత్యేక అభిషేకం, కుంకుమార్చన,హోమం,పూర్ణాహుతి తదితర విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ పూజారి దామోదర శాస్త్రి మాట్లాడుతూ...వారాహిదేవి ఆరాధనతో కుటుంబాల్లో శాంతి,సౌభాగ్యం,ఐశ్వర్యం చేకూరుతాయని, ముఖ్యంగా మహిళలకు అమ్మవారి అనుగ్రహం లభిస్తుందని పేర్కొన్నారు. నాగమణి--శ్రీనివాస్ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పూజల అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## రోడ్డు పనులు నాణ్యతతో పూర్తి చేయాలి..

**శ్రీరామ విలాస్ గల్లీలో రోడ్డు పనులను పరిశీలించిన చైర్‌పర్సన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి..**



**మరిపెడ,జూలై 22(సూర్యరేఖ)** మరిపెడ పట్టణంలోని 7వ వార్డు పరిధిలోని శ్రీరామ విలాస్ గల్లీలో కొనసాగుతున్న రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి బుధవారం కమిషనర్ కే.నరేష్ రెడ్డితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా పనుల పురోగతిని పరిశీలించి,నిర్మాణ నాణ్యతపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ..పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే మున్సిపాలిటీ లక్ష్యమని అన్నారు.చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా,నిర్ణీత గడువులోపు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కాలం సునీత రవీందర్ రెడ్డి,మున్సిపల్ ఏఈ శృతిలయ,7వ వార్డు కౌన్సిలర్ కాంతమ్మ కరణ్ సింగ్,ఆర్ఐ ఏకలవ్య,వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకట్ లాల్,కాంగ్రెస్ నాయకులు ప్రమోద్,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ జెండా స్వీకరణ దినోత్సవం..

త్రివర్ణ పతాకం దేశ గౌరవానికి,సమైక్యతకు ప్రతీక..

మరిపెడ వాసవి క్లబ్ అధ్యక్షుడు గర్రెపెల్లి నగేష్




**మరిపెడ,జూలై22(సూర్యరేఖ)** వాసవి క్లబ్ మరిపెడ ఆధ్వర్యంలో జాతీయ జెండా స్వీకరణ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు గర్రెపెల్లి నగేష్ జాతీయ పతాకాన్ని స్వీకరించి, సభ్యులతో కలిసి దేశభక్తి ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా గర్రెపెల్లి నగేష్ మాట్లాడుతూ..947 జూలై 22న భారత రాజ్యాంగ సభ త్రివర్ణ పతాకాన్ని జాతీయ జెండాగా ఆమోదించడం దేశ చరిత్రలో చిరస్మరణీయ ఘట్టమని అన్నారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు ప్రతీకగా నిలిచిన జాతీయ జెండా ప్రతి భారతీయుడిలో దేశభక్తిని,ఐక్యతను,జాతీయ సమగ్రతను పెంపొందిస్తుందని పేర్కొన్నారు.త్రివర్ణ పతాకంలోని కాషాయ రంగు త్యాగానికి,తెలుపు శాంతి,సత్యానికి,ఆకుపచ్చ అభివృద్ధి,సౌభాగ్యానికి ప్రతీకలని,మధ్యలోని అశోక చక్రం ధర్మం,న్యాయం,నిరంతర ప్రగతిని సూచిస్తుందని వివరించారు.జాతీయ జెండా గౌరవాన్ని కాపాడడం ప్రతి భారతీయుడి బాధ్యత అని,యువతలో దేశభక్తి భావాలను పెంపొందించేందుకు వాసవి క్లబ్ ఎల్లప్పుడూ సేవా,అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ కటకం కిషోర్,ట్రెజరర్ మురారిశెట్టి రాజు,రీజనల్ చైర్మన్ గర్రెపల్లి వెంకన్న,జోనల్ చైర్మన్ తల్లాడ చంద్రమోహన్,ఛార్టర్డ్ ప్రెసిడెంట్ బోనగిరి సురేష్,వాసవి ట్రస్ట్ భవన్ చైర్మన్ ఉప్పల నాగేశ్వరరావు,వంగపల్లి భరత్,ఉల్లి శ్రీనివాస్,వంగవీటి భద్రయ్య, దారం నాగేశ్వరరావు,ఉప్పల రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# మతిస్థిమితం కోల్పోయిన రాహుల్ గాంధీ..

పార్లమెంట్‌ను విస్మరించి రోడ్లపై డ్రామాలు ఏంటంటూ బీజేపీ తీవ్ర ఆగ్రహం..

బొక్క బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పర్పల్లి చౌరస్తాలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం..







**రాజేంద్రనగర్,జులై22(సూర్యరేఖ)** రాహుల్ గాంధీ మతిస్థిమితం కోల్పోయిన చందంగా వ్యవహరిస్తున్నారని బీజేపీ నాయకులు బొక్క బాల్ రెడ్డి అన్నారు.ప్రజాస్వామ్య దేవాలయమైన పార్లమెంట్‌లో ప్రజా సమస్యలపై బాధ్యతాయుతంగా చర్చించాల్సింది పోయి,చట్టవిరుద్ధంగా వీధుల్లోకి వచ్చి దేశ ప్రధాని నరేంద్రమోడీ నివాసం వద్ద ధర్నాలు చేయడం రాహుల్ గాంధీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనంగా వర్ణించారు.బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు పిలుపు మేరకు రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని హైదర్ గూడ డివిజన్ ఉప్పర్ పల్లి చౌరస్తాలో బిజెపి నాయకులు బొక్క బాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను బిజెపి నాయకులు,కార్యకర్తలు దహనం చేశారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ. .ఇప్పటివరకు చిన్నపాటి నాయకులు బయటకు వచ్చి రాజకీయాలు చేస్తే,ఇప్పుడు అసలైన నాయకులంతా బయటపడ్డారని విమర్శించారు .రాహుల్ గాంధీ,మమతా బెనర్జీ,అరవింద్ కేజ్రీవాల్,ప్రియాంక గాంధీ,అఖిలేష్ యాదవ్ వంటి నాయకులందరూ ఏకమై దేశంలో గందరగోళం సృష్టించడానికి వీధుల్లోకి వస్తున్నారని ధ్వజమెత్తారు.పార్లమెంట్ వేదికగా ప్రజల పక్షాన మాట్లాడే అవకాశం ఉన్నప్పటికీ,అక్కడ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తూ రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలపడం ప్రజాస్వామ్య సూత్రాలకే విరుద్ధమన్నారు.కేవలం వార్తల్లో నిలవడానికి,సోషల్ మీడియా ప్రకటనల కోసమే రాహుల్ గాంధీ ప్రధాని నివాసం వద్ద ఆందోళనల పేరుతో డ్రామాలు ఆడుతున్నారన్నారు.దేశ ప్రధాని నివాసం వద్ద భద్రతా ఆంక్షలను ఉల్లంఘిస్తూ ధర్నాలు చేయడం ద్వారా చట్టాన్ని, భద్రతా వ్యవస్థలను ఏమాత్రం గౌరవించడం లేదని స్పష్టమవుతోందన్నారు.ఇటువంటి చర్యలతో ప్రజలను,యువతను గందరగోళానికి గురిచేస్తున్నందుకు రాహుల్ గాంధీ,ప్రతిపక్ష నాయకులు దేశ ప్రజలకు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వానికి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకే ప్రతిపక్ష కూటమి ఇలాంటి చవకబారు రాజకీయాలకు దిగుతోందని,భవిష్యత్తులో కూడా వీరి వైఖరిని బిజెపి శ్రేణులు సమర్థవంతంగా తిప్పికొడతాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సులేగా విట్టల్, గోనే శ్రీకాంత్ రెడ్డి,డివిజన్ జనరల్ సెక్రెటరీ పవన్,పార్టీ నాయకులు,కార్యకర్తలు పలుగుచెరువు నరేందర్,వనపర్తి భూపాల్,బుర్రి శేఖర్,ఏరోళ్ల మనోజ్,సద్దుల మనోజ్,భారీ సంఖ్యలో బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా చేపట్టిన మజీద్ నిర్మాణాన్ని నిలిపివేయాలి...

అనుమతులు లేకుండా మసీదును నిర్మించడం తగదని కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ప్రకాష్ నగర్‌వాసులు



**శంషాబాద్,జులై22(సూర్యరేఖ):** ఎలాంటి అనుమతులు లేకుండా హిందూవుల నివాస సముదాయాల పక్కన మసీదును నిర్మించడం తగదని,ఈ మేరకు నిర్మాణాన్ని నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని ప్రకాష్ నగర్ కాలనీవాసులతో కలిసి కాలనీవాసులు నర్ర పాండు,నర్ర గిరిలు కోరారు.శంషాబాద్ పట్టణంలోని ప్రకాష్ నగర్ కాలనీ మధ్యలో మహమ్మద్ షరీఫ్ అనే వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా మసీదును నిర్మించడం తగదని కలెక్టర్ నారాయణరెడ్డిని కలిసి ఆ కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా కాలనీవాసులు నర్ర పాండు,నర్రగిరిలు మాట్లాడుతూ..ప్రకాష్ నగర్ కాలనీలో ఎక్కువ మంది హిందువులు నివాసం ఉంటున్నారని,అలాంటి కాలనీ దగ్గరలో మసీదును నిర్మించడం వల్ల రెండు మతాల మధ్య గొడవలు జరిగే అవకాశాలు ఉన్నందున తక్షణమే మసీదు నిర్మాణాన్ని ఆపేయాలని వారు అధికారులను డిమాండ్ చేశారు.ఇప్పటికే అనేక సందర్భాలలో ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకువచ్చిన పట్టించుకోకపోవడం వల్ల కలెక్టర్ నారాయణ రెడ్డికి కలిసి సమస్యను వివరించినట్టు నర్రగిరి తదితరులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్ర శ్రీనివాసులు,నర్ర రామారావు,మక్కల చంద్రశేఖర్,మక్కల ప్రేమ్ కుమార్,మక్కల రాజు,మక్కల జలంధర్ తదితరులు పాల్గొన్నారు..

## సర్ ప్రక్రియకు సహాయ కేంద్రాలు ప్రజలకు అందుబాటులో ఉండాలి:

కాంగ్రెస్ నాయకులు



**మేడ్చల్,జూలై 22(సూర్యరేఖ)** ఓటర్ల ప్రత్యేక సవరణ ప్రక్రియ సాఫీగా,వేగవంతంగా సాగేందుకు ఏర్పాటు చేసిన సహాయ కేంద్రాలు ప్రజలకు సమర్థవంతంగా సేవలు అందించాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు.సర్ ప్రక్రియలో భాగంగా మేడ్చల్ డివిజన్ సర్ ఇన్‌చార్జి క్రిష్ణా రెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నడికొప్పు నాగరాజు(చాపరాజు) ముదిరాజ్,ఆర్‌ఆర్ ఫౌండేషన్ అధినేత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రామన్నగారి రాఘవేందర్ గౌడ్‌లు మేడ్చల్ డివిజన్ పరిధిలో ఆర్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సర్ హెల్ప్‌డెస్క్‌లను సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నిజమైన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్ ఇన్‌చార్జిలు క్రిష్ణారెడ్డి, చంద్రకాంత్,లింగం,మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ,చిల్ల వెంకటేష్ ముదిరాజ్,కటిక వినయ్, ఇనాయత్ అలీ,బీఎల్‌ఏలు,బీఎల్‌ఓలు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి..

యూత్ కాంగ్రెస్ ఫిర్యాదు



**మందమర్రి,జూలై22(సూర్యరేఖ)**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మందమర్రి పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఇటీవల హైదరాబాద్‌లో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని,వాటిపై పోలీసులు తక్షణమే విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ చెన్నూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నీరటి వెంకటేష్,మండల ఉపాధ్యక్షుడు మాయ తిరుపతి,నాయకుడు ముదారపు శేఖర్ మాట్లాడుతూ...బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఇంటికో ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చి నిరుద్యోగ యువతను మోసం చేసిందని ఆరోపించారు.పదో తరగతి పరీక్ష పత్రాల లీకేజీ ఘటనలు,నిరుద్యోగ భృతి అమలులో వైఫల్యం, ఉద్యోగాల భర్తీలో జాప్యం వంటి అంశాలు గత ప్రభుత్వ వైఫల్యాలకు నిదర్శనమని విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోని బీఆర్‌ఎస్ నాయకులు ప్రస్తుతం కపట ప్రేమ చూపిస్తూ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఎండి జావీద్ ఖాన్,చిప్పకుర్తి శశిధర్, ఓరుగంటి సురేందర్,వడ్లూరి సునీల్,రాజేష్,శ్రావణ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## అచల గురు ఆశ్రమానికి స్లాబ్ వేయించిన సోమ శ్రీనివాస్

ప్రారంభించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్,జులై22(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ బాబుల్ రెడ్డినగర్ లోని శ్రీ అచల గురు ఆశ్రమంకు పైన కొత్తగా స్లాబ్ ను నాయకులు సోమ శ్రీనివాస్ రూ.4 లక్షలతో స్లాబ్ వేయించారు.ఈ మేరకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని ఆయన చేతుల మీదుగా పూజ చేసి ప్రారంభించారు.ఈ మేరకు సోమ శ్రీనివాస్ ను ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో ధనంజయ,ప్రేమ్ గౌడ్,సరికొండ వెంకటేష్,సందుల హనుమంత్ సాగర్,సందుల నారాయణ సాగర్, పోతు రాజు మల్లేష్,రాములు,జక్కలపల్లి వెంకటయ్య,మణెమ్మ, కాళిదాస్,వీ. మల్లేష్, ఓం ప్రకాష్,లక్ష్మారెడ్డి,పల్లపు జగన్,నాగరాజు, డి.కృష, దుర్గాప్రసాద్,శ్రీనివాస్ రెడ్డి,హనుమంత్,సాగర్,కేవిస్ రెడ్డి,విజయలక్ష్మి,శోభా రవి ముదిరాజ్,పవన్,సోమ సందీప్,రాయుడు, దినేష్,నవీన్, ఎం.శ్రీనివాస్ ,రాము,వల్లకొండ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23, Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713